సైనికుడి
కడప-అన్నమయ్య వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం 01 మార్చి 2026

ముందస్తుగా ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు...

ములకలచెరువు, ఫిబ్రవరి28, ప్రభాతవార్త

ముందస్తుగా ఘనంగా ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలను మొలకలచెరువులో శనివారం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశులు ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలతో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మూడు రోడ్ల కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మహిళలు కూడా పురుషులతోపాటు సమానంగా ఉండాలన్నారు. ఇంటి అంచుల నుండి అంతరిక్షం వరకు మహిళలు అన్ని రంగాలలో అడుగులు పడాలనీ సీఐ ఆకాంక్షించారు. అదేవిధంగా మార్చి 8 నా మహిళ అంతర్జాతీయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిటి ఎస్ఐ పరమేశ్వర నాయక్, విద్యార్థినిలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు విజ్ఞానంతో పాటు వినోదం..

యర్రగుంట్ల : ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

స్థానిక ముద్దనూరు రోడ్డులో గల జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు ప్రీవొకేషనల్ ఎక్స్పోజర్ విజిట్లో భాగంగా ఇడుపులపాయలోని ఐఐఐటీ ని శనివారం సందర్శించారు. ఓల్డ్ క్యాంపస్ కంప్యూటర్, ఎలక్ట్రానిక్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్లను సందర్శించి ఆసక్తిగా తిలకించారు. ఈ పర్యటన విద్యార్థులకు విజ్ఞానంతో పాటు వినోదాన్ని అందించడానికి ఈ కార్యక్రమంలో నిర్వహించినట్లు పాఠశాల హెడ్మాస్టర్ గురుభాస్కర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చంద్రబాబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మేధాశక్తి వికాసానికి సైన్స్ ఫేర్ అవసరం

నమూనాలను పరిశీలిస్తున్న దృశ్యం

పులివెందుల,ఫిబ్రవరి 28, ప్రభాత వార్త :

మేధాశక్తి వికాసానికి సైన్స్ ఫేర్ ఎంతో అవసరం అని క్రమశి క్షణ, సృజనాత్మకత పెంపొం దించే కార్యక్రమమే సైన్స్ ఫేర్ అని పులివెందుల మండల విద్యాశాఖ అధికారులు చంద్రశేఖరరావు, రామానాయుడులు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పులివెందుల పట్టణంలోని మిట్ట మల్లేశ్వర స్వామి పాఠశాలలో శనివారం సైన్స్ ఫేర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సైన్స్ ఫేర్ కార్యక్రమంను ఎంఈఓ-1 చంద్రశేఖరరావు, ఎంఈఓ-2 రామానాయుడు సంయు క్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత, పరిశోధనాత్మక దృక్పథాన్ని వెలికి తీసేందుకే సైన్స్ ఫేర్ కార్యక్రమాలు ఉపయోగ పడతాయి అన్నారు. సైన్స్ ఫేర్ ద్వారా విద్యార్థుల్లో మేధాశక్తి పెరుగుతుందని, పరిశోధనా పరమైన ఆలోచన విధానం అభివృద్ధి చెందుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సమన్వయ భావన, సమయపాలన వంటి గుణాలను పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు.విద్యార్థులు రూపొందించిన శాస్త్ర నమూనాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రవి కుమార్ నాయుడు, హెచ్ఎంలు వరలక్ష్మి, హేమాదేవి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను పూర్తి చేయండి

అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

సోమల ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

అభివృద్ధి పనులను సత్వరం పూర్తిచేయాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. సోమల మండలంలో వల్లిగట్ల పంచాయతీ నగిరి ఇండ్లలో ఆయన సీసీ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉన్నారా అంటూ ప్రశ్నించారు. పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకుడు సుబ్బరాయుడు కలెక్టర్కి విన్నవిస్తూ తమకు జీవనాధారమైన వల్లి గట్ల చెరువు ఆరు సంవత్సరాల క్రితం కురిసిన భారీ వర్షాలకు తెగి పోయిందని అప్పటినుంచి ఎవరూ పట్టించుకోకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ కర్ణం శ్రీనివాస నాయుడు మాట్లాడుతూ 300 ఎకరాలు సాగు ఉన్న చెరువు తెగిపోవడంతో మొత్తం సాగు భూమి బీడుగా మారిందని కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో రైతులకు న్యాయం

చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. సకాలంలో పెన్షన్లు పంపిణీ చేశారా అని అధికారులను అడిగారు. 21 ఏ కింద వేల ఎకరాల భూములు మండలంలో ఉన్నాయని వాటిని తొలగించాలని ఏఎంసీ చైర్మన్ కలెక్టర్ ను కోరారు. మార్కెట్ యార్డ్ ను వెంటనే ప్రారంభించాలని ఆయన ఆదేశించారు.

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త.

విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం పిలుపునిచ్చారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక బాలాజీ నగర్ (తెలుగు) ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్కు సమగ్ర శిక్షా జిల్లా అదనపు ప్రాజెక్టు కో ఆర్డినేటర్ నున్నా అనూరాధతో కలిసి హాజరయ్యారు. విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సైన్స్ నమూనాలను అతిథులు ఆసక్తిగా పరిశీలించారు. విద్యార్థుల సృజనాత్మకతను అభినందిస్తూ, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డి ఈ ఓ మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ కనుగొన్న నోబెల్ విజేత సర్ సి.వి. రామన్ స్ఫూర్తితో విద్యార్థులు ప్రశ్నించే ధోరణిని అలవర్చుకోవాలన్నారు. శాస్త్రం అనేది కేవలం సబ్జెక్ట్ మాత్రమే కాదని, అది ఒక ఆలోచనా విధానం అన్నారు. విమర్శనాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలు పెంచుకున్నప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు ప్రభాకర్ రెడ్డి, రాజగోపాల్, సమగ్ర శిక్షా సిఎంవో కరుణాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగ్యమ్మ, శ్రీదేవి, ఉపాధ్యాయులు హర్ష వర్ధన్ రెడ్డి, మధుసూధన, శైల శ్రీ, పర్వున్నిసా, జనార్దన నాయుడు, మల్లయ్య, విశ్వ ప్రసాద్ పాల్గొన్నారు.

బాలికలు, మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

రాయచోటి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

బాలికలు మరియు మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అన్నమయ్య జిల్లా రాయచోటి డిఎస్పి ఆర్ కృష్ణమోహన్ అన్నారు. డీఐజీ కోయ ప్రవీణ్, డీజీపీ హరీష్ కుమార్ గుప్త ఆదేశానుసారం ఎస్పీ ధీరజ్ కొనిబిల్లి సూచనలతో ఈరోజు ఆయన అంతర్జాతీయ దినోత్సవాన్ని రాయచోటి పట్టణంలోని షిరిడి మరియు రాజు విద్యా సంస్థల బాలికలతో పట్టణంలోని వై జంక్షన్ లోని శివాలయం నుంచి నేతాజీ సర్కిల్(బంగ్లా) వరకు పోలీసులతో కలిసి ఆయన ర్యాలీని ప్రారంభించి నిర్వహించారు. అనంతరం నేతాజీ సర్కిల్లో బాలికలతో కలిసి మానవహారంగా ఏర్పడడం జరిగింది. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలికలు క్రమశిక్షణతో శ్రద్ధగా చదువుకొని ఉన్నత పదవులకు చేరుకోవాలని బాలికలకు ఉపదేశించారు. ఈ సమాజంలో బాలికలు మరియు మహిళలు ఎన్నో ఇబ్బందులు బాధలు ఎదుర్కొంటున్నారని వాటిని అన్నింటిని అధిగమించి ముందుకు పోవాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకుంటామన్నారు. కానీ ఈ సంవత్సరం ఈనెల 28 నుంచి మార్చి 8వ తేదీ వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ఒక పండుగలాగా నిర్వహిస్తామన్నారు. మహిళల సామాజిక ఆర్థిక సాంస్కృతిక మరియు రాజకీయ విజయాలను పెంపొందించుకోవాలని ఆయన తెలియజేశారు. బాలికలను మరియు మహిళలను అన్ని రంగాలలో రాణించే విధంగా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని ఆయన తెలియజేశారు. అలాగే మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, లైంగికంగా వేధించిన చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీ చలపతి, ట్రాఫిక్ సిఐ, ఎస్సై జహంగీర్, పోలీసులు బాలికలు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ డే

పీలేరు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ గుణలక్ష్మి

సృజనాత్మకతకు వేదికగా సైన్స్ డే ప్రయోగాల నమూనాలు విద్యార్థుల చేతుల్లో రూపుదిద్దుకున్నాయని శ్రీ భువన విద్యాలయం కరస్పాండెంట్ జి. ఉమా రమాదేవి, ప్రిన్సిపాల్ గుణ లక్ష్మి తెలిపారు. పీలేరు చిత్తూరు మార్గంలోని శ్రీ భువన విద్యాలయంలో శనివారం జాతీయ సైన్స్ డే సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ప్రయోగాల నమూనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యాలయం కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సైన్స్ పితామహుడు సివి రామన్ ను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. భారత దేశంలో సైన్స్ ప్రయోగాలలో విద్యార్థుల ప్రతిభకు కొదవలేదని, వారి మేధస్సు ఎంతో చురుగ్గా పనిచేస్తోందని, దానికి పరిమితి అంటూ ఉండదని, మెదడుకు ఎంత పదను పెడితే అంత విజ్ఞానం అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం విద్యార్థులు తమ మేధస్సుకు పదును పెట్టి తయారు చేసిన ప్రయోగాల నమూనాలకువారు స్వాగతం పలికారు. ప్రతి విద్యార్థి తన స్వీయ ప్రతిభను చాటుతూ రకరకాల సైన్స్ ప్రయోగాల నమూనాలను తయారుచేసుకు రావడం చూసి ముద్దులయ్యారు. విద్యార్థులందరి సైన్స్ ప్రయోగాలను పరిశీలించిన ఉమా రమాదేవి, గుణలక్ష్మి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల బుక్లెట్ ఆవిష్కరణ

ఒంటిమిట్ట ఫిబ్రవరి.28. (ప్రభాతవార్త)

తిరుమల తిరుపతి దేవస్థానంల ఆధ్వర్యంలో మార్చి నెల 27 వ తేదీ నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవోపేతంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో శనివారం తిరుమల అన్నమయ్య భవనంలో క్షేత్రస్థాయి టీటీడీ పాలక మండలి సమావేశం నిర్వహించిన అనంతరం టీటీడీ బోర్డు చైర్మన్ బిఆర్. నాయుడు, బోర్డు ఈవో ఎం.రవిచంద్రతో కలిసి బ్రహ్మోత్సవాల బుక్లెట్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా బోర్డు చైర్మన్ మాట్లాడుతూ అత్యంత పురాతన చరిత్ర కలిగిన రెండవ అయోధ్య ఆంధ్ర భద్రాచలంగా పేరు ప్రఖ్యాతులు గడించిన ఏకశిలా నగరం ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి బ్రహ్మోత్సవాలు మార్చి నెల 27వ తేదీ నుంచి ఏప్రిల్ 5వ తేదీ వరకు టిటిడి ఆధ్వర్యంలో నిర్వహించనుండడం ఎంతో మహత్భాగ్యమని తెలిపాడు. టీటీడీ అధికారులందరూ జిల్లాస్థాయి ఉన్నతాధికారులతో మమేకమై బ్రహ్మోత్సవాలను విజయవంతంగా పూర్తి చేసి జగదభి రాముని కీర్తి ప్రతిష్టలను నలు దిశల వ్యాపింప చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆ దిశగా అధికారులు బాధ్యతలు నిర్వర్తించాలన్నాడు.. ఏప్రిల్ 1 వ తేదీ రాష్ట్ర పండుగ అయిన శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించాల్సిందిగా పిలుపునిచ్చాడు. స్వామివారి బ్రహ్మోత్సవాలలో పలు రాష్ట్రాలకు చెందిన భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించబోయే శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలను తనివి తీరా తిలకించి తరించాలంటూ జనవాహినికి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవోలు వీరబ్రహ్మం, శరత్, సివిఎస్ఓ మురళీకృష్ణ, బోర్డు నెంబర్లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్లో పెద్దపీట

బద్వేలు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

పట్టణంలోని టిడిపి కార్యాలయంలో శనివారం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ సామాన్యులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసమే ఈ ప్రజా దర్బార్ వేదికను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇందులో భాగంగా ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించి, వాటిని శ్రద్ధగా విన్నారు. సాధారణ ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకుని, సంబంధిత అధికారులతో అక్కడికక్కడే మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి రాజీ లేకుండా ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

యాలి వాహనంపై స్వామివారు

బద్వేలు అర్బన్ ,ఫిబ్రవరి28, ప్రభాతవార్త :

మున్సిపాలిటీ పరిధి అనంతరాజపురం(లక్ష్మిపాళెం)లో వెసిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించారు. శనివారం యాలివాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు భక్తి, శ్రద్ధలతో గరుడ పొంగళి స్వీకరించారు. స్వామివారు మాఢవీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు స్వామివారికి అడుగడుగునా కాయకర్పూరం సమర్పించి భక్తిని చాటుకున్నారు. వార్షిక బ్రహోత్సవాలలో బాగంగా ఆలయ ప్రధాన అర్చకులు మొగదలై భరద్వాజ్ శ్రావణ్ ప్రత్యేక హోమాలు, పూజలను నిర్వహించారు. స్వామివారికి వివిద రకాల ప్రత్యేక పుష్పాలతో చేపట్టిన ప్రత్యేక అలంకారంపలువురు భక్తులను ఆకట్టుకునేలా నిలిచాయి. లక్ష్మిపాళెంలో గతంలో ఎన్నడూ లేని విధంగా స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను చేపట్టడం వలన , బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు జిల్లా స్థాయిలో అన్ని ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ కోర్కెలను నెరవేర్చుకున్నారు. బ్రహ్మోత్సవాల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు బీనా, మెంటా ప్రసన్న కిరణ్కమార్, మాకం ప్రసన్న కిశోర్ కుమార్, భూ పాళం రాఘవేంద్ర, నల్లివీరమ్మ, సంపత్తి వెంకట సుబ్బయ్య, అనగొంది ఓబులేసు, మజ్జూరి లక్షుమ్మ , ఒంటే చిన్నపీరయ్య, నాగయ్య గారి సిద్దమ్మ, గణేష్, ఆలయ సిబ్బంది కొండయ్య, సాంబయ్యలతో పాటు గ్రామపెద్దలు , భక్తులు పాల్గొన్నారు.

బోధనలో సహకారం కోసమే
టీచ్ టూల్ శిక్షణ

రాయచోటి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

బోధనలో ఉపాధ్యాయులకు సహకారం అందించడానికే టీచ్ టూల్ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు లీడర్షిప్ ఫర్ ఈక్విటీ ప్రతినిధులు పాండవుల సాయిరాం, నాగేంద్ర పేర్కొన్నారు. "బోధనా సాధనాల ఆధారంగా తరగతి గది పరిశీలన" అనే అంశంపై డైట్ అధ్యాపకులకు నిర్వహిస్తున్న ఆరు రోజుల శిక్షణా కార్యక్రమం శనివారం ఉదయం డైట్ నందు ప్రారంభమైంది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలుదేశాలలో తరగతి గదులలో బోధనా కార్యక్రమం ఎలా జరుగుతుందో పరిశోధన చేసి బోధనలో ఉపాధ్యాయులకు సహకారం అందించే ఉద్దేశ్యంతో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష సహకారంతో ఎస్సీ ఈఆర్టీ ఆధ్వర్యంలో ఇప్పటికే 15,350 వేల మందికి పైగాప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. తరగతిగది బోధనాభ్యసనలో పరిశీలన, పర్యవేక్షణ అనేది చాలా కీలకమైన అంశం అన్నారు. తరగతిగది బోధన ఆహ్లాదకరంగా ఉండడానికి ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య స్నేహపూర్వ సంబంధాలు ఉండాలన్నారు. చర్చలు, కృత్యాల ద్వారా బోధన అభ్యసన జరిగినప్పుడు విద్యార్థులలో జ్ఞాన సమపార్జన ఏర్పడుతుందన్నారు.డైట్ అధ్యాపకులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదుల్లో అమలు చేస్తూ, నిరంతర పరిశీలనతో పాటు అవసరమైన సూచనలు చేస్తే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయన్నారు. ఈకార్యక్రమంలో కోర్సు కోఆర్డినేటర్ నరసింహారెడ్డి, డైట్ అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

కేవీ పల్లె ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

పీలేరు నియోజకవర్గంలోని కలకడ మండలం నడిమిచెర్ల పంచాయతీ అగ్రహారం ఎస్సీ కాలనీ నందు పౌరహక్కుల దినోత్సవం మండల డిప్యూటీ తహసిల్దార్ భార్గవి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు హాజరయ్యారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసు మేరకు మండలంలోని అన్ని శాఖల అధికారులతో ప్రతి నెల చివరి వారంలో ఎస్సీ, ఎస్టీ గ్రామాలలో పౌర హక్కుల దినోత్సవం (సివిల్ రైట్స్ డే)నిర్వహించి ఎస్సీ, ఎస్టీ ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించి అట్రాసిటీ నివారణ అధికారులు కృషి చేయాలని కోరారు. మండలంలో 14 ప్రభుత్వ శాఖల అధికారులు ఉంటే అందులో నాలుగు శాఖల అధికారులు హాజరవ్వడం చాలా బాధాకర విషయం అని ఇది అట్రాసిటీ గానే భావించాలని కావున హాజరుకాని అధికారులకు షోకస్ నోటీసులు ఇవ్వాలని డిప్యూటీ తాసిల్దార్ కి ఆదేశించారు. మండల స్థాయి అధికారులు ఎస్సీ ,ఎస్టీ సమస్యల పట్ల నిరక్ష్యం వహించకుండా వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని వీరు కోరారు అదేవిధంగా ఇంక మీదట జరిగే ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలకు మరియు పౌర హక్కుల దినోత్సవాలకు హాజరయ్యే మండల స్థాయి అధికారులు పూర్తిస్థాయిలో రికార్డులు (ఫైల్స్) లతో హాజరుకావాలని అలా హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకునేందుకు కలెక్టర్ కు నివేదిక పంపిస్తానని వీరు తెలిపారు. అనంతరం గిరిజన సంఘ జిల్లా నాయకులు కిల్లా విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ప్రధానంగా స్మశాన వాటికి దారి సమస్య లేకుండా ఉందని, గ్రామంలో త్రాగునీటి సమస్యకు కొరతగా ఉందని మరియు విద్యుత్ లైను కిందికి దిగజారి పోయిందని కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పరిష్కార మార్గం చూపాలని అధికారులను కోరడంతో డిప్యూటీ తాసిల్దార్ భార్గవి మాట్లాడుతూ ఈ కాలనీలో నెలకొన్న సమస్యలను గురువారం లోగా పరిష్కరిస్తామని కాలనీ వాసులకు మరియు ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ ప్రజల అభివృద్ధి కొరకు ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలను వారికి అందేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ దేవి, వెలుగు ఏపిఎం పురుషోత్తం రెడ్డి, ఏపీఓ సుజాత, ఐసిడిఎస్ సూపర్వైజర్ శాంతమ్మ, కాలనీవాసులు విజయ్ కుమార్ ,శివరాం, రమణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

పీలేరు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:

ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

మహిళల్లో భయం తొలగించి, భద్రత భరోసానిస్తూ హింసను అరికట్టి సురక్షిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పీలేరు సిఐ యుగంధర్ పిలుపునిచ్చారు. వారం రోజులపాటు జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం అన్నమయ్య జిల్లా పీలేరు పంచాయితీ కార్యాలయం నుండి పోలీసులు విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వరకు సైకిల్ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి పీలేరు అర్బన్ సీఐ యుగంధర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, బాలికల హక్కులను కాపాడేందుకు చట్టపరంగా రక్షణ కల్పించడంలో తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏడాది మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకొని, మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ సాధనల విజయాలను గౌరవించి అధికారికంగా జరుపుకోవడం అనవాయితీగా వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఈవో ఇన్చార్జ్ వై. లోకేశ్వర్ రెడ్డి, ఎస్సై లోకేష్, పోలీసులు, విద్యాశాఖ అధికారులు, అంగన్వాడి కార్యకర్తలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జిగా జి శంకర్ యాదవ్ !

తంబళ్లపల్లె ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

తంబళ్లపల్లె నియోజకవర్గం ఇన్చార్జిగా మాజీ ఎమ్మెల్యే జి శంకర్ యాదవ్ ఎంపిక ఖరారు అయినట్లు అధిష్టానం నుండి సంకేతాలు అందినట్లు విశ్వసనీయ సమాచారం. శుక్రవారం జి శంకర్ యాదవ్ ఇన్చార్జి బాధ్యతలు అప్పగిస్తారని తంబళ్లపల్లె నియోజకవర్గం లోని ఆరు మండలాల లోని టిడిపి నాయకులు, కార్యకర్తలకు ఫోన్ ద్వారా సమాచారం అందింది. శనివారం టిడిపి శ్రేణులు ఈ విషయంపై విస్తృతంగా ప్రచారం చేస్తూ సంతోషాన్ని పంచుకున్నారు. పార్టీ ఆవిర్భావం నుండి టిడిపి కి మాజీ ఎమ్మెల్యే లక్ష్మీదేవమ్మ కుటుంబం అండగా నిలిచింది. పలుమార్లు పొత్తులో భాగంగా బిజెపికి కేటాయించడం తో పార్టీ కొంత డీలపడినా తిరిగి లక్ష్మీదేవ మ్మ కుటుంబం టిడిపి పక్షాన నిలుస్తూ వచ్చారు. అయితే గత పదేళ్ల క్రితం లక్ష్మీ దేవమ్మ కుమారుడు మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ కుమార్ రెడ్డి పార్టీ మారి వైకాపా పంచన చేరడంతో కాంగ్రెస్ పార్టీ నుండి వచ్చిన జి శంకర్ యాదవ్ టిడిపి టికెట్ సాధించి ప్రవీణ్ కుమార్ రెడ్డి పై విజయం సాధించారు. అనంతరం 2019లో టిడిపి అభ్యర్థి శంకర్ యాదవ్ పై వైకాపా అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి 47 వేల పైచిలుకు ఓట్లతో గెలిచారు. గత ఎన్నికల్లో పార్టీ శంకర్ యాదవ్ ను కాదని కొత్తగా వచ్చిన జయచంద్రారెడ్డికి టికెట్ ఇవ్వడం అవగాహన లోపంతో రాష్ట్రమంతా కూటమి అధికారంలోకి వచ్చినా తంబళ్లపల్లెలో ఓడిపోవడం స్థానిక నాయకులను కృంగదీసింది. అప్పటినుండి శంకర యాదవ్ పార్టీకి దూరంగా ఉంటూ వచ్చాడు. టిడిపి ఇన్చార్జిగా ఉన్న జయచంద్రారెడ్డి కల్తీ మద్యం కేసులో ఇరుక్కోవడంతో పార్టీ ఆయనను సస్పెండ్ చేయడంతో తంబళ్లపల్లె నియోజకవర్గం లో ఇంచార్జి లేక నాయకులు కార్యకర్తలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.మండల స్థాయి నాయకులతోపాటు కార్యకర్తలు తమ పనులు జరగక పడరాని పాట్లు పడ్డారు. ఈ విషయమై పలుమార్లు ముఖ్యమంత్రి, మంత్రి లోకేష్, రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు, జిల్లా, ఇంచార్జ్ మంత్రులకు నాయకులు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. జయచంద్ర రెడ్డి పార్టీ నుండి సస్పెండ్ కావడం తో అధిష్టానం ఇన్చార్జి ఎంపికపై ఆచితూచి అడుగులు వేసింది. చివరకు తంబళ్లపల్లె ప్రజల నాడి తెలిసిన మాజీ ఎమ్మెల్యే జి శంకర్ యాదవ్ నాయకత్వంపై మొగ్గు చూపినట్లు తెలిసింది. శనివారం సాయంత్రం తంబళ్లపల్లె నుండి మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ బేరిశ్రీనివాసులుతో పాటు ఆరు మండలాల నాయకులు అమరావతికి తరలి వెళ్లారు.

అధికారులతో మాట్లాడుతున్న దృశ్యం

అనుమతి లేకుండా తరలిస్తున్న మైనింగ్ లారీ సీజ్

పీలేరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:
అనుమతి లేకుండా వెలుతున్న మైనింగ్ లారీని సీజ్ చేసినట్లు మదనపల్లె గనుల భూగర్భ శాఖ అధికారి డి.వి.ఆర్. కుమార్ తెలిపారు. శనివారం కలకడ నుంచి చిత్తూరుకు వెలుతున్న ఏపీ 39 యూఎఫ్ 4329 నెంబరు గల లారీని గ్యారంపల్లె వద్ద తనిఖీ చేసినట్లు తెలిపారు. ఎలాంటి అనుమతులు, రికార్డులు లేకపోవడంతో లారీని సీజ్ చేసి స్థానిక ఆర్టీసీ గ్యారేజీకి తరలించారు.

వనిపెంట కెవికె రైతు మహదేవ రెడ్డికి అవార్డు

మైదుకూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:
కృషి విజ్ఞాన మేళా సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం వనిపెంట అభ్యుదయ రైతు ఉమ్మడి మహాదేవ రెడ్డికి ఐ.ఏ.ఆర్.ఐ వారిచే ఇన్నోవేటివ్ ఫార్మర్ గా దేశ స్థాయిలో అవార్డు స్వీకరించిన రైతు, కడప జిల్లా మైదుకూరు మండలం మిట్ట మానుపల్లిలో ఉన్న తన 38 ఎకరాల సొంత భూమిలో ఆయన వినూతమైన పద్ధతుల ద్వారా తన వ్యవసాయ కొత్త పుంతలు తొక్కించారు. మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలుతో తరచూ వచ్చి ఆయన శాస్త్రవేత్తలను కలిసి కొత్త సాంకేతిక విధానాలు మరియు సమగ్ర వ్యవసాయ సాగు పద్ధతుల గురించి తెలుసుకునేవారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదట్లో తాను వ్యవసాయ పంటలు మాత్రమే పండించే వాడినని తరువాత మామిడి, జామ, నేరేడు, బత్తాయి వంటి ఉద్యాన పంటలు కూడా నాటి పండించడం మొదలు పెట్టానని చెప్పారు. కెవికె వనిపెంట సీనియర్ శాస్త్రవేత్త అధిపతి డాక్టర్ ఎం బాలకృష్ణ తనకు సహాయ సహకారాలు అందించారని, శాస్త్రవేత్తలు డాక్టర్ టి. విజయనిర్మల డాక్టర్ ఎన్ శ్రీ విద్యా రాణి, డాక్టర్ బి ఎస్ కాంతి శ్రీ, తనకు సాంకేతిక సహకారాన్ని అందించారని వివరించారు.

స్మశాన వాటికల చుట్టూ ప్రహరీ గోడ మంజూరు

పీలేరు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని కలికిరి మండలం పల్లవోలు పంచాయతీ గడి లో దాదాపు 2500 మంది ముస్లిం జనాభా కలిగి ఉన్న గడిలో ఇంతవరకు స్మశాన వాటికలకు ప్రహరీగోడ లేక ఇబ్బందిగా ఉంది అని పీలేరు శాసనసభ్యుడు శ్రీ కిషోర్ కుమార్ రెడ్డి దృష్టికి కలికిరి మండల టిడిపి అధ్యక్షుడు షాబుద్దీన్ మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగింది. కలెక్టర్‌తో మాట్లాడి 15 లక్షలకు కాంపౌండ్ వాల్ మంజూరు చేయడం, ఈ సందర్భంగా గడిలో ముస్లిం సోదరులు అందరూ నమాజు తర్వాత ఎమ్మెల్యేకి ధన్యవాదాలు ఎమ్మెల్యే సాబ్ అని బ్యానర్ తో కృతజ్ఞతలు తెలపడం జరిగింది, ఈ కార్యక్రమంలో మసీదు పెద్దలు, ఇస్మాయిల్, ఖాసీం ,గయాజ్ ,షాజుద్దీన్, ముత్తు వల్లి మురాషావలి, కస్టర్ ఇంచార్జ్ మహబూబ్బాషా, భాష, అక్బర్‌అలీ, నాయకులు పాల్గొనడం జరిగింది.

జనసేన సభ్యత్వ నమోదు ఉద్యమంలా చేపట్టాలి

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 28 ప్రభాత వార్త

అనంతపురం, హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ ఛైర్మన్ వరుణ్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర శనివారం స్థానిక తల్లంసాయి రెసిడెన్సీలో ప్రొద్దుటూరు జనసేన 15వ వార్డు ఇంచార్జ్ సుంకర మురళీ ఆధ్వర్యంలో, జనసేన నాయకులు జిలానీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. యువత ఎక్కువగా పార్టీలోకి రావాలని జన సేనాని పవన్ కళ్యాణ్ ఆశిస్తున్నారని తెలిపారు. త్వరలో పార్టీ పదవులు కూడా రానున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పిఠసీ పత్తి శివ కళ్యాణ్, జమ్మలమడుగు పిఠసీ నాగార్జున, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, కడప చిరంజీవి యువత అధ్యక్షుడు పండ్రా రంజిత్ కుమార్, ప్రొద్దుటూరు చిరంజీవి యువత అధ్యక్షుడు రామారావు, బొల్లవరం వెంకటేశ్వర స్వామి దేవాలయం కమిటీ సభ్యులు రామోజీ ప్రసాద్, ప్రొద్దుటూరు జనసైనికులు మాదాసు మురళీ, వంశీ, మంచి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

గేదె ఢీకొని వ్యక్తి మృతి

బద్వేలు, ఫిబ్రవరి 28 (ప్రభాతవార్త) :
కొంగళవీడుకు చెందిన నారపరెడ్డి వెంకటరామిరెడ్డి (53) అనే వ్యక్తి ఓ పని నిమిత్తం వద్దకు వచ్చారు. పని ముగించుకుని తన స్కూటర్‌పై బద్వేలు నుంచి వెళుతుండగా సిద్దవటం రోడ్డులోని మసీదు వద్ద గేదెలు ఒక్కసారిగా వచ్చి ఢీ కొనడంతో తీవ్ర గాయాలపాలయ్యారు. స్థానికులు వెంకట రామిరెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన చికిత్స కొరకు కడప రిమ్స్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు.

మెడికల్ మాఫియాను అరికట్టాలి

మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త.
రాష్ట్రంలో మెడికల్ మాఫియాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మహేష్, సహాయ కార్యదర్శి తోపు కృష్ణప్ప డిమాండ్ చేశారు. శనివారం సిపిఐ రాష్ట్ర కార్యవర్గం మదనపల్లి డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యతలేని, బోగస్ మందులు విచ్చలవిడిగా మార్కెట్లో ప్రవేశించి వేలాది మంది ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నాయన్నారు. ఫార్మాస్యూటికల్ కంపెనీల అధిక లాభాల ఆశ, కార్పొరేట్ ఆసుపత్రుల వ్యాపార ధోరణి, పరీక్షల పేరుతో ల్యాబ్ సెంటర్ల భారీ దందా కలిసి ప్రజలను ఆర్థికంగా, శారీరకంగా దోచుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ, మదనపల్లె నియోజకవర్గ కార్యదర్శి మురళి, జ్యోతి చిన్నయ్య, సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జక్కల వెంకటేష్, సీపీఐ మదనపల్లి పట్టణ కార్యదర్శి మాధవ్, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు హరి, ఏఐటీయూసీ మదనపల్లి పట్టణ కార్యదర్శి తిరుమల, దేవా, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చంద్రశేఖర్, రవి, చిన్నప్ప పాల్గొన్నారు.

సైన్స్ ప్రయోగ నమూనాలు అదుర్స్

ఒంటిమిట్ట ఫిబ్రవరి.28. (ప్రభాతవార్త)



మండల కేంద్రమైన ఒంటిమిట్ట శ్రీ సాయి భారతి పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ప్రయోగ నమూనాలు ప్రత్యేకంగా ఆకర్షించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో సుజాత హాజరవడం జరిగింది. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ప్రయోగాల నమూనాలలో అయోధ్య ఒంటిమిట్ట శ్రీ రామ మందిరం నమూన అత్యంత ఆకర్షణంగా నిలిచింది. చిన్నారులు చేసిన ప్రాజెక్టులపై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి పెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రామ తులసి, ప్రధానోపాధ్యాయుడు సుబ్బరామయ్య, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల సైన్స్ డే ప్రదర్శన

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

ప్రొద్దుటూరులోని స్థానిక దొరసాని పల్లె, గోపికృష్ణ సెంట్రల్ స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. శనివారం పాఠశాలలో సర్.సి.వి. రామన్ జయంతిని పురస్కరించుకుని విద్యార్థులు తాము తయారుచేసిన సైన్స్ నమూనాలను ప్రదర్శనను తిలకించేందుకు వచ్చిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు వాటి గురించి వివరించారు. ఈ ఎగ్జిబిట్స్ కార్యక్రమంలో ప్రకృతి, పరిరక్షణ,ప్రజల అవసరాలు తీర్చే విధంగా విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు చూపర్లను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రతి సంవత్సరము సైన్స్ డే కార్యక్రమం విద్యార్థులతో నిర్వహిస్తామని, దీనివల్ల విద్యార్థులు తమ తమ నైపుణ్యత ,ఆలోచనాశక్తి ,పెంపొందించుకునేందుకు దోహదపడుతుంది అని గోపికృష్ణ విద్యాసంస్థల అధినేత కోనేటి కృష్ణ ప్రదీప్ రెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంగయ్య ,ప్రోగ్రాం కోఆర్డినేటర్లు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఈగల్ క్లబ్ ఏర్పాటు చేయాలి

పీలేరు ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:



జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో 10 మంది విద్యార్థులు చొప్పున సభ్యులుగా ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలని డిసిఈబి కార్యదర్శి టి. గంగాధర్ తెలిపారు. శనివారం పీలేరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ఈగల్ క్లబ్లకు ప్రతి పాఠశాలలో ఒక ఉపాధ్యాయుడిని క్లబ్ కోఆర్డినేటర్‌గా నియమించాలన్నారు. ప్రతి తరగతి నుండి ఇందులో ఒక బాలుడు, ఒక బాలిక సభ్యులుగా ఉండేటట్లు ఎంపిక చేయాలని కోరారు. వీరు మాదకద్రవ్యాలు, టొబాకో నియంత్రణలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తారని, తద్వారా బాలబాలికలకు భవిష్యత్తులో వీటి వల్ల కలిగే అనర్థాలు తగ్గుతాయన్నారు. కావున అన్నమయ్య జిల్లాలోని 25 మండలాలకు చెందిన ఈగల్ క్లబ్ కోఆర్డినేటర్ ఒకరు, ఇద్దరు విద్యార్థులు మార్చి 4న మదనపల్లిలో జరిగే సమావేశానికి హాజరు కావాలని డిసిఈబి తెలియజేశారు.

పింఛన్లు పంపిణి చేసిన టిడిపి అధ్యక్షుడు..

సుండుపల్లి ,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త :

మండల పరిధిలోని పెద్ద బలిజపల్లి గ్రామంలో ముందస్తు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు, మండల అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు సుబ్బరామయ్య, యూనియన్ భాష, ఎక్స్ ఎంపీటీసీ రామయ్య,ఎక్స్ ఎంపీటీసీ రామచంద్ర, సిద్దయ్య, బూత్ కన్వీనర్ బూశెట్టి రామ, చంద్రశేఖర్ రాజు, సదాశివరాజు, రెడ్డి చర్ల సిద్దయ్య, ఋషి, సాంబారు వెంకటయ్య, డీలర్ నాగరాజా, నంద్యాల శివప్రసాద్, ఎయిర్టెల్ మధు, ప్రతాప్ రెడ్డి, భూశెట్టి శివ, గురవయ్య, రవీంద్ర, చెన్నంశెట్టి నాగేష్, పెయింట్ షాప్ రమణ, పోకల సిద్దయ్య, జనసేన నాయకులు రామ శ్రీనివాసులు, రెడ్డిరాణి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం

సిద్ధవటం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

11వ పటాలము, మూఢ నమ్మకాల చీకట్లను పారద్రోలేది విజ్ఞాన దీప్తి మాత్రమే నని, శాస్త్రీయ దృక్పథం సమాజ అభ్యున్నతికి పునాదిగా నిలవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 11వ పటాలము వేదికగా జరిగిన జాతీయ విజ్ఞాన దినోత్సవ కార్యక్రమంలో జె .వి.వి జిల్లా అధ్యక్షులు సమీర్ బాష పిలుపునిచ్చారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సమీర్ బాష మాట్లాడుతూ, రాజ్యాంగం సూచించిన శాస్త్రీయ దృక్పథాన్ని ప్రతి పౌరుడు ఆచరణలో పెట్టాలని, యువత విజ్ఞాన మార్గంలో నడిచి సమాజంలో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పోతులూరయ్యా, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సమీర్ బాష, ఉపాధ్యాయులు ఎస్. మహమ్మద్ యూనస్, రామ సుబ్బారెడ్డి ,ఎస్ .సిరాజుల్లు, రమణయ్య, మాధవి లత, నరసింహులు, సుజాత, చంద్రశేఖర్, ఎస్.మోలాలి, హేమంత్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉరివేసుకొని లారీ డ్రైవర్ మృతు

సిద్ధవటం, ఫిబ్రవరి,28 ప్రభాతవార్త
మండలంలోని మాధవరం, 1 గ్రామం ఎస్‌కేఆర్‌నగర్ ఎస్సీ కాలనీలోనివాసమున్న కోటపాటి బాబురాజు (48) లారీ డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం కొనసాగించేవాడు శుక్రవారం సాయంత్రం మృతుడు అధికంగా మద్యం సేవించి భార్య శాంతితో గొడవపడ్డాడు గొడవ పడుతున్న భర్త నుండి తప్పించుకోవడానికి రహదారిపై ఉన్న సుధాకర్ దుకాణానికి వెళ్లి కూరగాయలు తీసుకొని వస్తానని చెప్పి వచ్చేసరికిభర్త కోటపాటి బాబు రాజు ఇంటి తలుపులు మూసివేసి లోపల గదిలో ఉన్న ఫ్యాన్ కు ఉరి వేసుకుని చనిపోయి ఉండినట్లు మృతుని భార్య చూసి వెంటనే చుట్టుపక్కల వారి సహాయంతో ఇంటి తలుపులు పగలగొట్టించి వారిసహాయంతో మృతి చెందిన భర్తను మంచంపై పడుకోబెట్టింది సమాచారాన్ని మేనమామ అయిన పాపయ్యకు సమాచారం అందించింది మృతునికి ముగ్గురు పిల్లలు కలరు భార్యాభర్తల మధ్య తరచూ భర్త మద్యం సేవించి గొడవలు పడుతూ ఉండేవారని పలువురు తెలిపారు జరిగిన ఘటన స్థలానికి ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారాజు మండల ఎస్సై హారిక చేరుకొని విచారణ చేపట్టారు మృతిని తమ్ముడు విజయ్ బాబు ఫిర్యాదు మేరకు శనివారం ఏఎస్ఐ సుబ్బరామచంద్ర కేసు నమోదు చేసి మృతుని శవ పరీక్ష నిమిత్తం కడప రిమ్స్ తరలింపు చేశామని ఎస్సై హారిక తెలిపారు.

భూ వివాదంలో ఘర్షణ ఒకరికి గాయాలు

మదనపల్లి క్రైమ్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త.
కురబలకోట మండలంలోని అంగళ్లు పంచాయతీ కమతంవారిపల్లిలో శనివారం భూ వివాదం ఘర్షణకు దారితీసింది. ఈ దాడిలో పి. ప్రతాప్ (35) గాయాలయ్యాయి. బాధితుడు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కమతంవారి పల్లికి చెందిన రంగన్న కుమారుడు ప్రతాప్ కు సర్వే నంబర్ 134లో ఉన్న 20.5 సెంట్ల భూమి ఉంది. దీనికి సంబంధించి కొంతకాలంగా వివాదం నడుస్తోంది. రంగప్ప కుమారుడైన ప్రతాప్‌కు చెందిన ఈ ఆస్తిని, తాము కొనుగోలు చేశామంటూ వ్యక్తులు అడ్డుకుంటున్నారు. రంగప్ప సోదరులైన సీతారాం, వెంకటరమణల వాటాలను మాత్రమే కొనుగోలు చేసిన శ్రీనివాసులు బృందం, రంగప్ప భాగం కూడా తమదేనంటూ వాదిస్తున్నారు. రంగప్ప కుటుంబ సభ్యులు ఇప్పటికే జిల్లా కలెక్టర్‌కు పీజీఆర్ఎస్ ద్వారా ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన పోలీసులు, వివాదం తేలే వరకు ఎవరూ ఆ భూమిలోకి వెళ్లకూడదని సూచించారు. పోలీసుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ శనివారం కుంచెర్ల శ్రీనివాసులు, రామచంద్ర, అతని తమ్ముడు సురేంద్రలు కలిసి ప్రతాప్‌పై దాడికి దిగారు. ఈ దాడిలో ప్రతాప్‌కు గాయాలవ్వడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ముదివేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా సైన్స్ డే సంబరాలు

బద్వేలు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



బద్వేల్‌లోని నేతాజీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో జాతీయ సైన్స్ డేను ఘనంగా నిర్వహించారు. సివి రామన్ ఎఫెక్ట్‌ను స్మరించుకుంటూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలనే లక్ష్యంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ తరగతుల విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టులను అతిథులు, ఉపాధ్యాయులు పరిశీలించి ప్రశంసించారు. పరిసరాల పరిరక్షణ, ఇంధన పొదుపు, డిజిటల్ టెక్నాలజీ, ఆరోగ్యం వంటి అంశాలపై మోడల్స్ మరియు వర్కింగ్ ఎక్స్‌పెరిమెంట్స్‌ను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కుమారి అనుమల విజయలక్ష్మి మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ విద్యార్థుల్లో సైన్స్‌పై ఆసక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. భవిష్యత్తులో విద్యార్థులు శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, వైద్యులుగా ఎదగాలని ఆకాంక్షించారు. సైన్స్ ఉపాధ్యాయులు, సిబ్బంది సహకారంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసిందన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

కలికిరి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త;

మండలం, మర్రికుంటపల్లి పంచాయతీ పరిధిలోని గాజులబండ కురవపల్లి లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జంగమ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ వాసునూరి చంద్రశేఖర్ పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మర్రికుంటపల్లి సర్పంచ్ రెడ్డి రామ్, క్లస్టర్ కోకన్వీనర్ మున్వర్ అలీ, నాయకులు వంబాల రెడ్డయ్య, చల్లయ్య, బాబు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవను జయప్రదం చేయాలి

బద్వేల్ అర్బన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :
పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి సన్నిధిలో మార్చి ఒకటో తారీఖున ఆదివారం మహిళా దినోత్సవ పురస్కరించుకొని ముందస్తుగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాలు మేరకు మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని వనితా క్లబ్ అధ్యక్షురాలు చాటకొండు కోటేశ్వరమ్మ, సెక్రటరీ బొగ్గరపు వెంకటసుబ్బమ్మ, ట్రెజరర్ బచ్చు పార్వతమ్మ, వాసవి క్లబ్ అధ్యక్షులు భూపాలం రాఘవేంద్రరావు, సెక్రటరీ చిందుకూరు వెంకటరమణ, ట్రెజరర్ బైసాని సుమంత్‌తో పాటు పలువురు తెలిపారు, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశాల మేరకు ఈనెల 1,వ తారీఖున మహిళా దినోత్సవం పురస్కరించుకొని అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వారు తెలిపారు, ఈ కార్యక్రమానికి విచ్చేసిన అందరికీ అల్పాహారం మరియు మధ్యాహ్నం భోజనం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని కావున బద్వేల్ పట్టణ పరిసర ప్రాంత ఆర్యవైశ్యులందరు కూడా మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొని జరగబోవు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పలువురికి పిలుపునిచ్చారు.

శ్రీ వేంకటేశ్వర స్వామికి విశేష పూజలు

బద్వేల్ అర్బన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

పట్టణంలోని సిద్ధవటం రోడ్డులో వెలిసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి, అభయ అంజనేయ స్వామి దేవాలయంలో శనివారం వేంకటేశ్వర స్వామికి పంచామృత అభిషేకం, కుంకుమ అర్చన పలు రకాల విశేష పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాలను అందజేయడం జరిగింది, పాల్గొన మాసం సందర్భంగా శనివారం తెల్లవారుజామునండి భక్తాదులందరూ స్వామివారి ఆలయ ప్రదక్షిణలు చేపట్టి భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని కయాకర్పరం సమర్పించుకొని తమ మొక్కలను తీర్చుకున్నారు, ఈ కార్యక్రమంలో కుప్పం సుధాకర్, మాదపూరు వెంకటరమణ భక్తులు పాల్గొన్నారు.

మహిళా విభాగ్ వైస్ ప్రెసిడెంట్ గా కొండపల్లి దేవి

బద్వేల్ అర్బన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

పట్టణంలోని ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలుగా, జిల్లా అధ్యక్షురాలుగా, స్టేట్ ఉపాధ్యక్షురాలుగా అనేక సంవత్సరాలుగా ప్రజలకు, ఆర్యవైశ్యులకు సేవలు అందించిన కొండపల్లి దేవి సేవలను గుర్తించి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కోన శ్రీనివాస్ ఆదేశాల మేరకు బద్వేల్ కొండపల్లి దేవికి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ స్టేట్ మహిళ విభాగ్ వైస్ ప్రెసిడెంట్ గా ప్రకటించడంతో పట్టణంలోని పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు, నాయకులు, వ్యాపారస్తులు, వాసవి, వనిత క్లబ్ అవోప ఆర్యవైశ్య వర్తక సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి కమిటీ సభ్యులు, యువజన సంఘం, అవోప మహిళా విభాగ తో పాటు పట్టణ ప్రజలు పలువురు ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు, తమకు ఈ పదవి రావడానికి కృషి చేసిన ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కోన శ్రీనివాసరావు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుండా సుప్రజ, జిల్లా అధ్యక్షురాలు కోట జ్యోతి మరియు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు నాయకులకు పలువురికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు,

సదంలో కలెక్టర్ పర్యటన

సదుం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త
సదుం మండలంలో శనివారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గొంగివారిపల్లె నుంచి అగ్రహారం వరకు నిర్మిస్తున్న డబుల్ రోడ్డు నిర్మాణం పరిశీలించారు. అలాగే గొంగివారిపల్లె వద్ద లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. ఆయన వెంట మండల తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ రెడ్డి ప్రసాద్ రెడ్డి, సోమల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాసులు నాయుడు, వైస్ చైర్మన్ కుమార్, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

పెన్షన్లను పంపిణి చేసిన ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు అర్బన్ ఫిబ్రవరి 28 ప్రభాత వార్త

పట్టణ పరిధిలోని 29వవార్డు బంగారయ్య కొట్టాలు నందు ఎమ్మెల్యే నంద్యాల వరదరారెడ్డి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణి చేశారు. విదేశ చరిత్రలో ఆంధ్ర రాష్ట్రం లో జరిగే పెన్షన్ పంపి ణీ ఎక్కడా లేదని రూ 4000 పెన్షన్ అందజేసే ప్రభుత్వం తెలుగుదేశం కూ టమి ప్రభుత్వమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలక కమిషనరు రవిచంద్రా రెడ్డి, మాజీ యంపిపి నంద్యాల రాఘవరెడ్డి ,మున్సిపల్ మాజీ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి,రాజుపాలెం మండల మాజీ జెడ్పిటిసి తోట మహే శ్వరరెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకిర్ అహ్మమ్మద్ ,టిడిపి పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, యువనాయకుడు బచ్చల వీరప్రతాప్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి మెంబరు బద్వేలి శ్రీనివాసులరెడ్డి, టిడిపి జిల్లా ప్రధా న కార్యదర్శి జబిబుల్లా,పట్టణ మాజీ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి ,టౌన్ బ్యాంక్ ఛైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, స్థానిక నాయకులు జింకా రామకృష్ణ ,పోలంకి రాజారామ్,బద్వేలి రవి, ఆరవేటి నారాయణస్వామి, మార్తలశేఖర్ రెడ్డి, చిన్నారెడ్డి, ఉలశాల సురేష్,ఉమ్మడిశెట్టి శేఖర్, జింకా రాజశేఖర్,అలావురు శ్రీను, మార్తల గురివిరెడ్డి, ఇతర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సైన్సు సంస్థల ఆవశ్యకత సమాజానికి ఎంతో ఉంది

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

సైన్సు సంస్థల ఆవశ్యకత ప్రస్తుత సమాజంలో ఎంతో ఉందని జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వ సురేష్ అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆవిర్భావ దినం సందర్భంగా స్థానిక ప్రొద్దుటూరు లోని నందిని క్లాత్ మార్కెట్ నందు గల జెవివి ఆఫీస్ ప్రాంగణంలో జెండాను జెవివి సీనియర్ నాయకులు, జిల్లా సలహాదారులు గోపీనాథ్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ ప్రజల జీవన విధానంలో సైన్సు, శాస్త్రీయతలకు ప్రముఖ స్థానం ఉందని, వాటిని ప్రస్తుత పాలకులు సూడో సైన్సుతో గందరగోళంలోకి నెడుతున్నారని, ప్రజలు హేతుబద్ధంగా ఆలోచించాలని అన్నారు. జనవిజ్ఞాన వేదిక 1988 లో విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు అనేకమంది మేధావులు, సైంటిస్ట్ లు, డాక్టర్స్, సైన్సు రంగంలో పనిచేసే వారితో ప్రారంభం అయ్యిందని చెప్పారు. జెవివి అక్షరాస్యత ఉద్యమంలో ఎందరికో చదువు చెప్పిందని, సారా వ్యతిరేక పోరాటంలో మహిళలకు తోడుగా మార్గనిర్దేశకత్వం చేసిందని అన్నారు. జిల్లా సలహాదారులు గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రశ్నించే తత్వం ప్రజల్లో పెరగాలని, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం రావాలని అన్నారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి నంగా రాజేష్, జెవివి నాయకులు జి.టి. ఈశ్వరయ్య, మధుసూదన్ రెడ్డి, అల్లాబకస్, రవిబాబు, మురళీ గుప్త, మురుకూటి సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నిర్మూలనే మన లక్ష్యం

సదుం ఫిబ్రవరి 28 ప్రభాత వార్త

బాల్య వివాహాల నిర్మూలన మన లక్ష్యం అని పులిచెర్ల ఐసిడిఎస్ సిడిపిఒ వాణి శ్రీదేవి అన్నారు. శనివారం సదుం బట్టు వారి పల్లె అంగన్వాడి కేంద్రంలో యుక్త భారత్ అనే కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి వివరించారు. అత్యవసరమైనప్పుడు 1098 నెంబర్ కి ఫోన్ కాల్ చేయవచ్చునని సూచనలు చేశారు. 2030 నాటికి బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించాలనే జాతీయ లక్ష్యానికి అనుగుణంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు అత్యంత అవసరం అని వివరించారు. కార్యక్రమంలో సఖి వన్ స్టాప్ సెంటర్ నుండి చందు రాణి ,అంగన్వాడి సూపర్వైజర్ మల్లీశ్వరి అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తుగా ప్రపంచ మహిళా దినోత్సవం

సదుం ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:

మండల కేంద్రమైన సదంలో శనివారం సదుం పోలీసుల ఆధ్వర్యంలో ముందస్తుగా ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై విష్ణు నారాయణ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులతో గ్రామంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మూడు రోడ్ల కూడలిలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు కూడా పురుషులతోపాటు సమానంగా ఉండాలన్నారు. ఇంటి అంచుల నుండి అంతరిక్షం వరకు మహిళలు అన్ని రంగాలలో ముందుండాలని అన్నారు .అదేవిధంగా మార్చి 8 నా మహిళ అంతర్జాతీయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కలికిరిలో సైకిల్ ర్యాలీ

కలికిరి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త::

కలికిరి పోలీస్ ఆధ్వర్యంలో మార్చి 8న నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలనే ఉద్దేశంతో శుక్రవారం పట్టణంలో అవగాహన సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినులు పాల్గొని మహిళల పట్ల గౌరవం, సమానత్వం, భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ పోలీస్ సర్కిల్ కార్యాలయం మీదుగా నాలుగు రోడ్ల కూడలి వరకు సాగింది. ర్యాలీ అంతటా విద్యార్థినులు "స్త్రీ లేనిదే మానవ సృష్టి లేదు", "మహిళా సాధికారతే దేశాభివృద్ధి" వంటి నినాదాలు చేస్తూ మహిళల ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని, సమాజ అభివృద్ధిలో వారి పాత్ర కీలకమన్నారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, హింసలను అరికట్టేందుకు పోలీస్ శాఖ కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. మహిళల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిలుపునిచ్చారు.

నిబంధనల మేరకు జాతరలు జరుపుకోవాలి

చిన్నమండెం పిబ్రవరి 28 ప్రభాతవార్త:

మండలంలోని మల్లూరు, కేశపురం గ్రామాల్లో ఈ నెల 4,5 తేదీ లలో జరిగే మల్లూరమ్మ, పాలేటమ్మ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ వారి నిబంధనల మేరకు జాతరలు నిర్వహించాలని రాయచోటి రూరల్ సిఐ రోషన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ చాందిని బండ్లు కట్టే వారు పోలీస్ స్టేషన్లో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే చాందినీ బండ్ల వద్ద అశ్లీల నృత్యాలు నిషేదదమన్నారు. ప్రతివక్కరు జాతరను ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యస్ ఐ సుధాకర్ సిబ్బంది ,ప్రజలు పాల్గొన్నారు.

గజ వాహనంపై శ్రీ లక్ష్మీనరసింహుడు

గుర్రంకొండ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త
తరిగొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం గజవాహనంపై ఊరేగాడు ఊరేగింపు సందర్భంగా స్వామివారికి రంగురంగుల పుష్పాలతో అలంకరణలు చేశారు తరిగొండ మాడవీధులలో గజవాహనంపై భక్తుల జయ జయ ద్వానాలతో ఊరేగారు ఉదయం 8 గంటల నుండి 9:30 గంటల వరకు తిరుచ్చి ఉత్సవం సాయంత్రం రాత్రి 7 గంటలకు ఊంజల సేవ రాత్రి 8 గంటలకు గజ వాహనంపై ఊరేగింపు నిర్వహించారు.

ప్రజలు ప్రశాంతంగా జీవించాలి

దువ్వూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:

ఫ్యాక్షన్ గ్రామమైన నారాయణ పల్లె గ్రామస్తులు ఫ్యాక్షన్ ను వీడి ప్రశాంతంగా జీవించాలని ఎస్ఐ ధనుంజయుడు అన్నారు. శనివారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గ్రామంలోని ఇరు వర్గాలను పిలిచి ఫ్యాక్షన్ వలన జరిగే నష్టాలు, అనర్థాలపై వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యాక్షన్ రాజకీయాల వల్ల ఏ ఒక్క నాయకుడు కూడా బాగు పడలేదని, ప్రశాంతత లేక ఇంటి వద్దనే ఉంటున్నారని, ఆర్థికంగా నష్టపోతున్నారని అందువల్ల ఫ్యాక్షన్‌ను వీడి ప్రశాంతంగా జీవించాలన్నారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామంలోని నాయకులు, పోలీసులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE
VIIth ADDITIONAL
DISTRICT JUDGE,
MADANAPALLI
I.A.No. 133,134/2025
I.A.No. 432/2023
A.S.No. 4/2014
U. Krishana Moorthy ...Petitioner/Appellant
Vs
P.Venkata Ramana & Others.
...Respondents
NOTICE TO R13
To,
R13. Pullaganti Rajesh Kumar, S/o Pullaganti Krishna, Residing at Kummaravaripalli, H/o Maddaia hgaripalli, PTM Mandal.
NOTICE
పై దావాలో మీ తండ్రిగారి తరపున వారసులుగా చేర్చుటకు మీరు పై 3 I.A.లు 133, 134/2025మరియు I.A.No. 432/2023లో 13వ ప్రతివాదిగా ఉన్నారు. మీరు పై కేసు విషయమై 02.03.2026వ తేదీన ఉ॥10 గం॥30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను, హాజరు కాని ఎడల మీ పరోక్షమున ఉత్తర్వు పాలించబడునని తెలియజేయడమైనది.
జి.ఎమ్.రెడ్డి, M.Com.,LL.B.,
జి.మల్లికార్జున, M.Com.,LL.B.,
వై.మనోహర రెడ్డి, B.Com.,B.L.,
అడ్వకేట్లు, మదనపల్లి.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

ఒంటిమిట్ట ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా ఒంటిమిట్ట మండలం రాచపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో శనివారం పాఠశాల ఉపాధ్యాయులు మండల అదనపు విద్యాశాఖ అధికారి బ్రహ్మయ్య ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల అదనపు విద్యాధికారి బ్రహ్మయ్య ఆహ్వానితులయ్యాడు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ ప్రపంచము సైన్స్‌తో ముడిపడి ఉందని జరిగే విషయాలన్నీ అత్యంత తొందరగా నిమిషాల్లో తెలుసుకోవడం జరుగుతోందన్నాడు. సైన్స్ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం ఆలోచన, సృజనాత్మకత సాంకేతిక నైపుణ్యాలను రూపుదిద్దుకొని సమాజంలోని రుగ్మతులను రూపుమాపుటకు దోహదపడే విధంగా విద్యార్థులు ఉండాలన్నాడు. కావున విద్యార్థులకు సైన్స్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నాడు. గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జమాల్ రెడ్డి, ఉపాధ్యాయులు

పాలెం .రామకృష్ణ, కృష్ణకుమారి, కవిత, సుబ్బరాజా, నరసింహమూర్తి, మహబూబ్ ఖాన్, సురేష్‌కుమార్, హిమబిందు, సువర్ణకుమారి, గంగాదేవి తదితరులు పాల్గొన్నారు.

నిమ్మనపల్లిలో పౌర హక్కులు దినోత్సవ

నిమ్మనపల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

నిమ్మనపల్లి మండలం చౌకిల్లవారిపల్లి గ్రామంలో శనివారం నిర్వహించడం జరిగింది. అందులో వివిధ అంశాలు పైన అక్కడి స్థానికులు పలు రకాల అవసరాలు అడిగి సాధ్యమైనంత త్వరలో పరిష్కరించాలని కోరారు, ఈ సమావేశంలో పాల్గొన్న ఎంపీడీవో బాలరాజు, ఆర్ ఐ రమేష్ వివిధ మండల స్థాయి అధికారులు, పౌర హక్కుల సభ్యులు మునిరత్నం జయరాం ఇతరులు, స్థానిక నాయుకులు రాజన్న, సర్పంచ్ రెడ్డెప్ప స్థానిక ప్రజలు. పాల్గొన్నారు

గిరిధర్ నాయక్‌కు జాతీయస్థాయి ఎన్‌సిసి అవార్డు

మదనపల్లె, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

మదనపల్లె రూరల్ మండలం సిటిఎం జడ్పి ఉన్నత పాఠశాలలో ఎన్‌సిసి అధికారిగా పనిచేస్తున్న ఎం.గిరిధర్ నాయక్‌కు జాతీయస్థాయి ఎన్‌సిసి అవార్డు లభించింది. గత 16సంవత్సరాలుగా ఎన్‌సిసి అధికారిగా ఉత్తమ సేవలు అందించినందుకుగానూ ఆయనకు ఢిల్లీలోని ఎన్‌సిసి విభాగం డీజి కమాండేషన్ కార్డు అవార్డు విత్ బ్యాడ్జిను ఎన్‌సిసి దినోత్సవం సందర్భంగా ప్రకటించారు. ఈ అవార్డును చిత్తూరులోని 35 ఆంధ్రా ఎన్‌సిసి బెటాలియన్ కార్యాలయంల కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎన్‌విమెయిస్ అందజేశారు. గిరిధర్‌నాయక్‌కు జాతీయ స్థాయి అవార్డు రావడం పట్ల ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, రూటా రాష్ట్ర ఉపాధ్యక్షులు మహమ్మద్‌ఖాన్, ఎస్టీయు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివారెడ్డి, పోకల మధుసూదన్, హెచ్‌ఎం చంద్రశేఖర్‌లు అభినందించారు.

హమాలీ కుటుంబానికి ఆర్థికసాయం

మదనపల్లె, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

ఆర్తికసాయం అందజేస్తున్న దృశ్యం

మదనపల్లె మార్కెట్‌యార్డులో ఇటీవల మృతి చెందిన హమాలి కార్మికుడు మస్తాన్‌రెడ్డి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ నాయకులు, టిఎన్‌టియుసి గౌరవ అధ్యక్షులు ఎస్.ఎ.మస్తాన్ రూ.50వేలు ఆర్థికసాయం శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్.ఎ.మస్తాన్ మాట్లాడుతూ మార్కెట్‌యార్డులో పనిచేసే కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెలుతానన్నారు. ఈకార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు మహబూబ్‌బాషా, రామయ్య, చలపతి, మురాష, సుధాకర్, జాఫర్, రోశన్, నరసింహులు పాల్గొన్నారు.

ఆర్టీసి జీఓల అమలుపై అవగాహన పొందాలి

రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసరావు

మదనపల్లె, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

ఆర్టీసి జిఓలు, సర్కులర్ల అమలుపై సిబ్బంది అవగాహన పొందాలని నేషనల్ మజ్దూర్ యూనిటి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వై.శ్రీనివాసరావు తెలిపారు. పట్టణంలోని ఎన్‌జిఒ హోమ్ నందు ఉమ్మడి చిత్తూరు జిల్లాకు సంబంధించి శిక్షణా తరగతులను రెండు రోజులు పాటు సిబ్బందికి ప్రారంభించారు. శనివారం జరిగిన శిక్షణా తరగతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ సంస్థ నందు సిబ్బంది సంక్షేమం కోసం జారీచేసిన సర్కులర్లు, జీఓలపై అవగాహనత పాటు లీడర్‌షిప్ క్వాలిటీస్‌పైన తగు సమాచారం విధినిర్వహణలో ప్రయాణీకులో ఎలా వ్యవహరించాలో అన్న విషయాలపై వివరించారు. అన్నమయ్య జిల్లా డిపిటిఏ రాము, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వి.రమణారెడ్డిలు జ్యోతి ప్రజ్వలనచేసి శిక్షణా తరగతులు ప్రారంభించారు. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలకు సంబంధించిన 19డిపోల నుంచి రాష్ట్ర,జోనల్, జిల్లా నాయకులు హాజరయ్యారు. కడప జోనల్ అధ్యక్షులు పి.వినోద్‌బాబు, కార్యదర్శి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో ఈ శిక్షణా తరగతులు నిర్వహించారు.

మదనపల్లెలో ధర్నాచౌక్ ఏర్పాటు చేయాలి

సిపిఎం నాయకులు డిమాండ్

మదనపల్లె, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

జిల్లా కేంద్రమైన మదనపల్లెలో ధర్నాచౌక్ ఏర్పాటు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా శనివారం జిల్లా ఎస్‌పికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం కోసం కార్మికసంఘాలు, సంస్థలు, రాజకీయ పార్టీలు నిరసలు తెలపడం ఓ రాజ్యాంగ హక్కు అని పేర్కొన్నారు. మదనపల్లెలో ట్రాఫిక్ సమస్యలు పెరిగాయని జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నందు నిరసనలకు పోలీసులు అనుమతులు నిరాకరిస్తున్నారని దీన్ని సిపిఎం ఖండిస్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా నిరసన కారులకు ఇబ్బంది లేకుండా పట్టణంలో ప్రత్యేక ధర్నాచౌక్‌ను ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. పోలీసులు, మున్సిపల్, రెవెన్యూ అధికారులు సమన్వయం చేసుకొని ధర్నాచౌక్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

ప్రభుత్వ ఉద్యోగం నుంచి తొలగించాలి

మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త.

ప్రభుత్వ ఉద్యోగం నుంచి తొలగించాలని వైసీపి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు బీరంగి రేవతి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఆమె మాట్లాడుతూ ప్రైవేటుగా క్లినిక్ నడుపుతూ మూగ జీవాల ప్రాణాలతో ఆడుకుంటూ సరైన వైద్యం అందించకుండా ఎన్నో మూగజీవాల మృతికి కారణమయ్యాడని ఆరోపించారు. రెండురోజుల క్రితం మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ పశువైద్యాధికారులతో విచారించి వచ్చిన ఆరోపణలను నిజ నిర్ధారణ చేసి ఆయన్ను సస్పెండ్ చేయాలని పశువైద్యశాఖ డైరెక్టర్‌కు రెకమెండ్ చేశారన్నారు. సరైన వైద్యం అందించకుండా మూగజీవాల మృతికి కారణమైన వ్యక్తి సస్పెన్షన్‌తో వదిలేయకుండా ఉద్యోగం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైసిపి నాయకురాలు నాగమని పాల్గొన్నారు.

వ్యక్తికి తీవ్ర గాయాలు

మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త.

కొబ్బరిచెట్టుపై నుంచి పడి ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన శనివారం బి.కొత్తకోట మండలంలో జరిగింది. బాధితుని కథనం మేరకు.. సూరప్పగారిపల్లె పంచాయతీ, నామాలపల్లికి చెందిన కుళ్లాయప్ప వ్యవసాయ పొలంలో ఉన్న కొబ్బరిచెట్టు ఎక్కాడు. కొబ్బరిబోండా లు దింపుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడిన బాధితున్ని కుటుంబ సభ్యులు మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి రెఫర్ చేశారు.

స్వచ్ఛ రథం ప్రారంభోత్సవంలో మూగి రెడ్డెప్ప

చిన్నమండెం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం లో స్వచ్ఛ రథాన్ని శనివారం మండల టిడిపి అధ్యక్షుడు మూగి రెడ్డెప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా మూగి రెడ్డప్ప మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ రథం ఏర్పాటు చేయటం ఎంతో ఆనందంగా ఉన్నన్నారు. దీనిని గ్రామ, మండల ప్రజలు వినియోగించుకొని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు రహమతుల్లా ఖాన్, నాయకులు అధికారులు పాల్గొన్నారు.

మంత్రికి వచ్చే ఆదరణ తట్టుకోలేకే అసత్య ఆరోపణలు

లక్కిరెడ్డిపల్లి: ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డికి వచ్చే ఆదరణ తట్టుకోలేకే అసత్య ఆరోపణలు చేస్తున్నారని టిడిపి నాయకుడు సహదేవ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం హరిజనవాడలో త్రాగునీరు లేక ప్రజల ఇబ్బందులు పడుతున్నారని కొంతమంది అదే గ్రామానికి చెందిన మరికొంతమంది వేరే వర్గానికి చెందిన వ్యక్తులు అసత్య ఆరోపణలు చేయడం ఎంతవరకు సబబు కాదని తెలియజేశారు. దాదాపు 30 సంవత్సరాల నుంచి త్రాగునీరు లేక అనంతపురం దళితవాడ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే వాళ్ళని కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇంటింటికి కులాయి సౌకర్యం కూడా కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొన్నారు.

అవ్వ తాతల ముఖాల్లో ఆనందం

లక్కిరెడ్డిపల్లి: ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

అవ్వ తాతల ముఖాల్లో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయమని మద్దిరేవుల సింగిల్ విండో ప్రెసిడెంట్ దేవానంద రెడ్డి, క్లాస్ వన్ కాంట్రాక్టర్ యాగంటి పాపయ్య, సిద్ధక వెంకట్రామిరెడ్డి, యోగంజనేయులు పేర్కొన్నారు. శనివారం వారు కస్తూరి రాజు గారి పల్లి పంచాయతీలోని చాగలగుట్టపల్లి, దేవలంపల్లి, కస్తూరి రాజు గారి పల్లి గ్రామాలలో పెన్షన్ పంపిణీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని ఇతర రాష్ట్రాల్లో ఎక్కడా లేనివిధంగా పెన్షన్లు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. 60 సంవత్సరాలు నిండి పెన్షన్ రాని అర్హులైన వారు కొత్త పెన్షన్లకు సచివాలయంలో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిరేవుల సింగిల్ విండో ప్రెసిడెంట్ దేవానంద రెడ్డి, క్లాసు వన్ కాంట్రాక్టర్ యాగంటి పాపయ్య, టిడిపి సీనియర్ నాయకులు సిద్ధక వెంకట్రాంరెడ్డి, యోగాంజనేయులు, డీలర్ కృష్ణ, పరమేశ్వర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, డీలర్ సుబ్బయ్య పాల్గొన్నారు.

మార్చ్ ఐదవ తేదీలోగా వసూలు చేయాలి

తంబళ్లపల్లె ఫిబ్రవరి 28 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె మండలం లోని 21 పంచాయతీల కార్యదర్శులు, సిబ్బంది మార్చి నెల 5వ తేదీ లోపు ఇండ్ల పన్నులు వసూలు పూర్తి చేయాలని డిఎల్‌పిఓ నాగరాజు హెచ్చరించారు. శనివారం ఆయన అధికారుల సమీక్ష మాట్లాడుతూ మండలంలో ఇండ్ల పన్నులు రూ 27.60 లక్షలు డిమాండ్కుగాను రూ 17.54 లక్షలు వసూలు చేశారని ఇంకా రూ 10.08 లక్షలు వసూలు చేయాల్సింది ఉందని చెప్పారు. పన్ను వసూళ్లలో తంబళ్లపల్లె, కోసువారిపల్లి, రెడ్డికోట, కొటాల పంచాయతీలు వెనుకబడినట్లు చెప్పారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుధ్యంపై దృష్టి సారించాలన్నారు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాలలో తాగునీటి కాలుష్యం పై అప్రమత్తంగా ఉండాలని శ్రీకాకుళంలో డయేరియా సంఘటన దృష్టిలో ఉంచుకొని సచివాలయ అధికారులు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఆయన వెంట ఏవో థామస్ రాజా, డిప్యూటీ ఎంపీడీవో మారుతి కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి హెచ్‌పివి ఉచిత టీకాలు

వీరాపునాయునిపల్లి ఫిబ్రవరి28 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు హెచ్‌పీవీ ఉచిత టీకాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి మొహమ్మద్ తాహా మాట్లాడుతూ, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణలో హెచ్‌పీవీ టీకా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. మండల వ్యాప్తంగా 14 సంవత్సరాల వయస్సు గల సుమారు 350 మంది అర్హులైన బాలికలకు ఉచితంగా టీకాలు వేయనున్నట్లు వెల్లడించారు. బాలికలు ఆరోగ్యంగా భవిష్యత్తులో జీవించేందుకు ఈ టీకా రక్షణ కవచంలా పనిచేస్తుందని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ముందుండి తమ పిల్లలు, విద్యార్థినులు తప్పనిసరిగా టీకా తీసుకునేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డా. ఖాదర్ బాషా, సిహెచ్‌ఓ శ్రీనివాసులు, పీహెచ్‌ఎన్ మేరీ సువర్ణ, సూపర్వైజర్ యోగీశ్వరయ్య, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

శాంతి సహనం సోదరభావానికి ప్రతీక రంజాన్ మాసం

సుండుపల్లె, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త :



పవిత్ర రంజాన్ మాసంలో మహమ్మదీయ సోదరులు ఉపవాస దీక్షలో భాగంగా కువైట్ ఫర్వానియా ప్రాంతంలో ఓ మేరియా పార్కు నందు ఇఫ్తార్ విందును ఎన్ఆర్ఐ టీడీపీ కువైట్ ఆధ్వర్యములో ఎంపవర్మెంట్ కో ఆర్డినేటర్ కుదరవల్లి సుధాకర్‌రావ్, పఠాన్ ఖాదర్‌ఖాన్, మద్దిన ఈశ్వర్ నాయుడు, కంచన రెడ్డి శేఖర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమములో కువైట్లోని పలు ప్రాంతాలనుండి వందలసంఖ్యలో తెలుగుదేశం మరియు జనసేన నాయకులు, మహిళలు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు. రంజాన్ మాసం అందరిలోను క్రమశిక్షణ, సహనం, దైవభక్తి, శాంతి, సోదరభావం అనే సందేశాన్ని మానవాళికి బోధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాలేపాటి సురేష్ నాయుడు,కొల్లి ఆంజనేయులు, ఖాదరున్, వేణు రాజు, బిళ్ళా రమేష్ యాదవ్, గాజులపల్లి సుబ్బారెడ్డి, తిరుపతి రాజు, జిలాని బాషా, సుబ్రహ్మణ్యం, శ్రీ హరి నాయుడు, మహేష్ కోడూరి, చిన్నా రాజు, డాన్స్ మాస్టర్ వేణు,మహిళా నాయకురాలు బిళ్ళా గాయత్రి,గల్ఫ్ జనసేన నాయకులు గల్ఫ్ జాతీయ కన్వీనర్ కంచన శ్రీకాంత్, కువైట్ కన్వీనర్ ఆంజన కుమార్ పగడాల, ఆకుల రాజేష్, కువైట్ కో కన్వీనర్స్ జగిలి ఓబులేష్, ఆలి షేక్, ఇమ్మిడిసెట్టి సూర్యనారాయణ, కల్యాణి, ప్రేం రాయల్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ.

తంబళ్లపల్లె ఫిబ్రవరి 28 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె మండలం లోని 21 పంచాయతీలలో ఎన్టీఆర్ పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో 93.44 పూర్తయినట్లు ఏవో థామస్ రాజా విలేకరులకు తెలిపారు. ఉదయం ఆయన తంబళ్లపల్లె క్రాస్ రోడ్ లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేపట్టారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది ఉదయం నుండి సాయంత్రం వరకు ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు, అధికార కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బయనపల్లి వద్ద వాహన తనిఖీలు

బద్వేలు రూరల్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

బద్వేల్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బయనపల్లి గ్రామం సమీపంలో రూరల్ సీఐ కృష్ణయ్య ఆధ్వర్యంలో విస్తృత వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారుల డ్రైవింగ్ లైసెన్సులు, వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు (ఆర్‌సీ), ఇన్సూరెన్స్ పత్రాలు, హెల్మెట్లు తదితర పత్రాలను పరిశీలించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిని హెచ్చరించి, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించడం, చెల్లుబాటు అయ్యే లైసెన్స్ కలిగి ఉండడం, వాహన పత్రాలు సమగ్రంగా ఉంచుకోవడం ప్రతి వాహనదారుడి బాధ్యత అని సీఐ కృష్ణయ్య సూచించారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని ఆయన తెలిపారు. ఈ తనిఖీలతో వాహనదారుల్లో క్రమశిక్షణ పెంపొందించడమే లక్ష్యమన్నారు.

ప్లాస్టిక్‌ను మానేద్దాం - జంతువులను కాపాడుదాం

పులివెందుల, ఫిబ్రవరి 28 , ప్రభాత వార్త :

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

పులివెందులలోని ఆహార విజ్ఞాన శాస్త్ర మరియు సాంకేతిక కళాశాల ఎన్. ఎస్.ఎస్ విద్యార్థులు ప్లాస్టిక్‌ను వాడటం మానేయండి - జంతువులను బతకనివ్వండి అనే అంశంపై శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు పట్టణ ప్రధాన వీధులలో ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ ప్రజల్లో చైతన్యం కల్పించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణానికి, ముఖ్యంగా జంతువులకు తీవ్ర హాని కలుగుతోందని వివరించారు. ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లు, ఇతర వ్యర్థాలను నిర్లక్ష్యంగా పారవేయడం వల్ల పశువులు వాటిని తిని ప్రాణాలు కోల్పోతున్నాయని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి అరుణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణహితమైన క్లాత్ బ్యాగ్స్ వినియోగించా లని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యా పకులు ఎన్.వి. సుబ్బారెడ్డి, ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. ప్రజలు కూడా ర్యాలీకి మద్దతు తెలుపుతూ ప్లాస్టిక్ వినియో గాన్ని తగ్గించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలి

రామసముద్రం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శనివారం రామసముద్రం మండల వ్యాప్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులు పలు రకాల సైన్స్ ప్రాజెక్టలను ప్రదర్శించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ భౌతిక శాస్త్రవేత్త రామన్ 1928లో రామన్ ప్రభావాన్ని కనుగొన్నందుకు గుర్తుగా ప్రతి ఏటా ఫిబ్రవరి 28 న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపు కుంటున్నామని, విద్యార్థులు సాంకేతికతను అలవర్చుకోవాలని, సైన్స్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హేమలత, జడ్పీ హైస్కూల్స్ ప్రధానోపాధ్యాయులు చిట్టిబాబు, శ్రీనివాసులు నాయుడు, వెంకటరమణ నాయుడు, వెంకటాచలపతిరాజు, రమేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

భార్య కాపురానికి రాలేదని భర్త ఆత్మహత్య

ములకలచెరువు , ఫిబ్రవరి28, ప్రభాతవార్త

మండలంలోని దేవుల చెరువులో శుక్రవారం రాత్రి రాము(35) తన భార్య కాపురానికి రాలేదని ఓ చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి. రాముకు ఏడు సంవత్సరాల క్రితం పుంగనూరు మండలం. నక్క బండ గ్రామానికి చెందిన సిద్ధరమణ సిద్ధముల కుమార్తె రెడ్డెమ్మతో వివాహమైంది. అయితే వీరికి ఇద్దరు పిల్లలు సంతానం ఉన్నారు. భార్యాభర్తల మధ్య చిన్న చిన్న మనస్పర్థలు ఏర్పడి భార్య పుట్టింటికి వెళ్ళిపోయింది. ఆమె రాకపోవడంతో భర్త మనస్తాపం చెంది ఉరి వేసుకొని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అన్నారు.

ఓపెన్ ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

రాజంపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

మార్చి 2వ తేదీ నుంచి జరగనున్న ఓపెన్ ఇంటర్ పరీక్షలలో కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు హాల్ టికెట్లు ఇవ్వకుండా విద్యార్థుల దగ్గర మాల్ ప్రాక్టీస్ కోసం డబ్బులు వేల రూపాయలకు వసూలు చేస్తున్నారని వీటిపై జిల్లా కోఆర్డినేటర్ వెంటనే స్పందించి విద్యార్థులకు సకాలంలో హాల్ టికెట్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షుడు నేతి నాగేశ్వర కోరారు. స్థానిక ఐటిఐ కళాశాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొంతమంది ప్రభుత్వ ఉపాధ్యాయులు కోఆర్డినేటర్లుగా ఉంటూ విద్యార్థుల నుంచి వసులు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ విధంగా వసూలు చేస్తున్న వారిపైన జిల్లా కోఆర్డినేటర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వెంకట్, వినయ్, గణేష్, విక్రమ్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

చౌడేపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

పేకాట స్థావరంపై దాడి చేసి 7గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చిన్న రెడ్డెప్ప తెలిపారు. ఆయన కథనం మేరకు...చౌడేపల్లి పరిధిలోని గోసల కురపల్లికి సమీపంలోగల చింతచెట్టు వద్ద వీధి దీపాలకింద పేకాట ఆడుతున్నట్లు సమాచారం వచ్చింది. వెంటనే వెళ్ళి స్థావరంపై దాడి చేయగా పంచాయతీ కేంద్రం ఆమినిగుంటకు చెందిన ఏడుగురిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ. 74,650లు, 5సెల్‌ఫోన్లు, ఒక టూవీలర్‌ను స్వాధీన పరచుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

జాతరకు సదుపాయాలు కల్పించండి

పుంగనూరు రూరల్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

పట్టణంలో ఈ నెల 10 11 తేదీల్లో అత్యంత వైభవంగా జరిగే శ్రీ సూక్ష్ములు గంగమ్మ జాతర కు సదుపాయాలు కల్పించాలని పలువురు కౌన్సిలర్లు విజ్ఞప్తి చేశారు. చైర్మన్ అలీమ్ భాష ఆధ్వర్యంలో జరిగిన కౌన్సిల్ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ గతం కంటే ఈ ఏడాది అమ్మవారి జాతరకు లక్షలాదిగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. కర్ణాటక ప్రాంతాల నుంచి కూడా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటారని తెలిపారు. అమ్మవారి జాతరలో ప్రతి ఏటా పోలీసు, మున్సిపల్, వైద్య శాఖలు మంచి సేవలందిస్తున్నాయని ఇదే సంవత్సరం వాటిని మరింతగా పెంచాలని సూచించారు. విద్యుత్ సరఫరా లో ఎలాంటి యంత్రం లేకుండా చూడాలని, మంచినీరు నిరంతరం అదేవిధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఫార్మా కంపెనీల ధన దాహానికి బలవుతున్న ప్రజలు

పులివెందుల , ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :

ఆర్డీవోకి వినతి పత్రం అందజేస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు

రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరిగిపోయిన మెడికల్, మరియు ఫార్మా రంగాల్లో నెలకొన్న మాఫియా ధోరణి అరికట్టాలని, వైద్యం ప్రైవేటీకరణ విధానాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈరోజు పులివెందుల ఆర్డీవో మరియు డిప్యూటీ డిఎంహెచ్‌ఓ కార్యాలయాల వద్ద సిపిఐ పులివెందుల సమితి ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఆర్డీవో చిన్నయ్యకు డిప్యూటీ డిఎంహెచ్‌ఓ ఆఫీస్ సిబ్బందికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకట రాములు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ముఖ్యంగా రాష్ట్రంలో మెడికల్ రంగం ఒక పెద్ద మాఫియాగా రూపాంతరం చెందిందని రాష్ట్రంలో బోగస్ మందుల విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయని నిలువల పేరుతో డ్రగ్స్ కంట్రోల్ విభాగం నుంచి అనుమతులు పొంది ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టుతున్నారన్నారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్ళు తెరచి వీటన్నిటికీ అడ్డుకట్టే వేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేదంటే రాష్ట్రంలోని ప్రజలతో పెద్ద ఉద్యమాన్ని నిర్మిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పులివెందుల ఏరియా సహాయ కార్యదర్శి కొత్త కాల్వ బ్రహ్మం, సిపిఐ వేముల మండల కార్యదర్శి చాంద్ భాషా, సిపిఐ ఏరియా సమితి సభ్యులు జకరయ్య, సిపిఐ పులివెందుల టౌన్ నాయకులు సుభాన్ భాష పాల్గొన్నారు.

విద్యను బోధించడంలో నిరక్ష్యం

ముద్దనూరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:

మండల పరిధిలోని రాజ గురువాయ పల్లె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు విద్యను బోధించడంలో కొందరు ఉపాధ్యాయులు నిరక్ష్యం వహిస్తున్నారంటూ శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు నల్ల బ్యాడ్జీలతో పాఠశాల ఆవరణంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించేటప్పుడు ఉపాధ్యాయుల దగ్గర ఉండి మాస్ కాపీయింగ్ పాల్పడుతున్నారని ఉన్నతాధికారులు పరిశీలించి విద్యార్థులకు మెరుగైన విద్యను అందివ్వాలని కోరారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులకు హాని కలిగించే తినుబండారాలు ప్రైవేట్ వ్యక్తులు విక్రయిస్తున్న పట్టించుకోలేదని, హాని కలిగించే తినుబండారాలు పాఠశాల ఆవరణలో విక్రయించకుండా చూడాలని పేర్కొన్నారు.

సంక్షేమ పథకాల ఘనత తెలుగుదేశం పార్టీదే

సోమల ఫిబ్రవరి 28(ప్రభాతవార్త)

ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందని తెలుగుదేశం పార్టీ మండల జాయింట్ సెక్రెటరీ మునీశ్వరరావు అన్నారు. 81 చిన్న ఉప్పరపల్లి పంచాయతీలో ఆయన పంపిణీ చేశారు, అలాగే ఇరికిపెంటలో ఏఎంసీ చైర్మన్ శ్రీనివాస నాయుడు, వల్లిగట్లలో సుబ్బరాయుడు, కందూరులో శ్రీనివాసులు, సోమలలో జనసేన నాయకుడు ఎస్.ఎస్ భాష, గట్టువారి పల్లెలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు సూరిశెట్టి నాగభూషణం, పొదలకుంటపల్లిలో బాబురావు తదితరులు పంపిణీ చేశారు.

దర్జాలేని దర్జీల జీవితాలు : హైదర్

చౌడేపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

ప్రభుత్వాలు, పాలకులు మారినా దర్జీల జీవితాల్లో వెలుగులు లేవని ఆసంఘ జిల్లా నాయకుడు హైదర్ మహిళా నాయకురాలు సయ్యద్ సురాజున్‌బీలు అన్నారు. అంతర్జాతీయ టైలర్స్‌డే సందర్భంగా మండలంలోని దర్జీలు స్థానిక గాంధీ విగ్రహం వద్ద కుట్టుమిషన్ ఆవిష్కరణకర్త ఎలియాస్ హోవే చిత్రపటాన్ని వుంచి ఘనంగా నివాళులర్పించారు. ప్రజలకు కూడు, గుడ్డ, గూడుల్లో రెండవదైన గుడ్డకు ప్రాణంపోసే అపరబ్రహ్మలు దర్జీలన్నారు. రెడీమేడ్ రంగం విస్తరిస్తున్న ప్రస్తుత తరుణంలో దర్జీలకు ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ చేయూతనివ్వాలని కోరారు. దర్జీల సంఘ నాయకుడు కూరపర్తి శ్రీనివాసులు, మంజునాథ్, సులోచన, గాయత్రి, జబీనా, సునిత, స్వాతి, మండలంలోని దర్జీలు పాల్గొన్నారు.

పరిశోధనా సామర్థ్యాన్ని పెంచుకోవాలి

చౌడేపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

ప్రోత్సాహకాలందిస్తున్న ఉపాధ్యాయులు

విద్యార్థులు పరిశోధనా సామర్థ్యాన్ని పెంచుకోవాలని ప్రధానోపాధ్యాయుడు బల్లాపురం మురళి అన్నారు. ప్రముఖ శాస్త్రవేత్త దివంగత సర్‌సివిరామన్ జయంతిన జాతీయ సైన్స్‌డేను పురష్కరించుకొని ఎంఇఓలు కేశవరెడ్డి, తిరుమలమ్మల ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా విజ్ఞాన మేళాలను నిర్వహించారు. కోటూరు పాఠశాలలో విద్యార్థులు పలు నమూనాలను ప్రదర్శించి చూపరులను ఆకట్టుకొన్నారు. విజ్ఞాన సముపార్జనలో వయస్సుతో నిమిత్తం లేదనీ, విద్యార్థులు రాణించి శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. అనంతరం సర్‌సివిరామన్ జీవిత చరిత్రను వివరించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యకర్తల అభీష్టం మేరకు ఇన్చార్జి నియమించండి

రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు తులసీదర్ నాయుడు

మదనపల్లెక్రైమ్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త.

నియోజకవర్గంలోని టిడిపి కార్యకర్తల అభీష్టం మేరకే నియోజకవర్గ ఇన్చార్జి నియమించాలని రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు తులసీదర్ నాయుడు డిమాండ్ చేశారు. శనివారం తంబళ్లపల్లి నియోజకవర్గ టిడిపి కార్యకర్తలు కలిసి మదనపల్లె ప్రెస్ క్లబ్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తులసీదర్ నాయుడు మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే కేడర్‌ను గుర్తించకుండా నిర్ణయాలు తీసుకోవడం తగదని హితవు పలికారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వెన్నంటే ఉన్న కార్యకర్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. తప్పుడు నిర్ణయాల వల్ల పార్టీ నష్టపోకుండా వెంటనే ఇన్‌ఛార్జ్ నియామకంపై పునరాలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రామాంజులు, నాగేశ్వర్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి, శివారెడ్డి, రాజారెడ్డి, శివరాం, ఆదిరెడ్డి, దుర్గా ప్రసాద్ రెడ్డి, రేవన బాబు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన యూసిఐఎల్ స్వచ్ఛతా పక్షోత్సవాలు

పులివెందుల,ఫిబ్రవరి 28 , ప్రభాతవార్త :

నియోజకవర్గ పరిధిలోని తుమ్మలపల్లిలో యూసిఐఎల్ స్వచ్ఛతా పక్షోత్స వాలు శనివారంతో ముగిసాయి. ప్రొఫెసర్ శేష మహేశ్వరమ్మ గెస్ట్ లెక్చరర్ యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ తుమ్మలపల్లి యూనిట్‌లో ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు స్వచ్ఛతా పక్షోత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా ఉద్యోగుల కోసం రంగోలి పోటీలు, వ్యర్థ పదార్థాలతో ఉపయోగకర వస్తువుల తయారీ, క్విజ్ కార్యక్రమం, స్వచ్ఛతపై నినాదాల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన మరియు పాల్గొన్న యూసిఐఎల్ ఉద్యోగులు, ఎస్ఎంఎస్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ ఉద్యోగులకు బహుమతులు అందజేశారు. డ్రాయింగ్, వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న యూసిఐఎల్ అధికారుల పిల్లలకు కూడా ప్రోత్సాహక బహుమతులు అందించారు. కార్యక్రమానికి యూసిఐఎల్ జీఎం సుమన్ సర్కార్ డీజీ ఎం (మైన్స్) కిషోర్ భగత్ సహా ఇతర అధికారులు హాజరై విజేతలకు పురస్కా రాలు అందజేశారు. అనంతరం యూసిఐఎల్ జీఎం సుమన్ సర్కార్ ప్రొఫెసర్ శేష మహేశ్వరమ్మని శాలువాతో సత్కరించగా, డీజీఎం (మైన్స్) శ్రీ కిషోర్ భగత్ మెమెంటో అందజేశారు. గ్రామస్థులకు స్వచ్ఛతపై అవగాహన ర్యాలీ స్వచ్ఛత-పరిశుభ్రతపై తుమ్మలపల్లి గ్రామస్థులకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రభాస్ రంజన్ బాధవత్ శ్రీను , పి.కే. నాయక్, మోహన్ రెడ్డి, రాజు, విజయ్ కుమార్, తారకేశ్వర్ రావు, వాసుదేవ రెడ్డి, హర్ష, గౌతంకొల్లూర్, టీ.సి.ఎస్. రెడ్డి, యశ్వంత్, సాంబశివ రెడ్డి, కెమికల్ భాష, మల్లికార్జున రెడ్డి తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. స్వచ్ఛతా పక్షోత్స వాల ద్వారా ఉద్యో గులు మరియు గ్రామ ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం పెంపొందించడమే లక్ష్యమని యూసిఐఎల్ అధికారులు తెలిపారు.

జేఎన్టీయూ లెక్చరర్ ను అభినందిస్తున్న దృశ్యం

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పింఛన్ అందిస్తున్నాం

రాయచోటి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

అర్హతున్న ప్రతి ఒక్క లబ్దిదారునికి పింఛన్ తప్పకుండా అందిస్తున్నామని అన్నమయ్య జిల్లా,రాయచోటి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండికోట సుధాకర్ తెలిపారు. ఆయన ఈరోజురాయచోటి నియోజకవర్గం చిన్న ముక్క పల్లి గ్రామపంచాయతీ, దిగువఅబ్బవరం, ఎగువ అబ్బవరం మరియు వరిగా గ్రామపంచాయతీలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ అందించాం అన్నారు. ఆయన సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సూచనల మేరకు ప్రజలకు సంక్షేమం మరియు అభివృద్ధి ఫలాలు తక్షణమే అందించే విధంగా చూస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మక సాంకేతిక కార్యక్రమం

కడప ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

ప్రతిష్టాత్మక సాంకేతిక కార్యక్రమం ప్రాజెక్ట్ ఎక్స్‌పో 2026 ను విజయవంతంగా నిర్వహించింది, ఇది వర్ధమాన ఇంజనీర్లు మరియు ఆవిష్కర్తలను ఒకే తాటిపైకి తీసుకువచ్చి వారి సృజనాత్మక మరియు సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శించి ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి ఉద్దేశించిన వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించారు అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ టీ ఎన్ ప్రసాద్ తెలిపారు. సాంకేతిక ప్రతిభను పెంపొందించడంలో సంస్థ చేసిన ప్రయత్నాలను ఆయన ప్రశంసించారు మరియు భవిష్యత్తు కోసం సమర్థ ఇంజనీర్లను రూపొందించడంలో ఆచరణాత్మక అభ్యాసం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. పరిశ్రమకు సిద్ధంగా ఉ న్న నిపుణులను నిర్మించడంలో మరియు క్యాంపస్ అంతటా ఆవిష్కరణ సంస్కృతిని పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగ పడతాయని వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి తెలిపారు. కన్వీనర్ డాక్టర్ పి. శ్రీనివాస్ నేతృత్వంలో, డిపార్ట్‌మెంట్ కోఆర్డినేటర్ల అంకితభావంతో ఈ కార్యక్రమం చాలా చక్కగా నిర్వహించబడింది.

రాష్ట్రంలో రాక్షస పాలన..

కడప కార్పొరేషన్ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:

రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రాక్షస పాలన సాగుతుందని వైసిపి గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ బి.హెచ్ అన్నారు. బహరైన్ మనామాలోనీ కర్ణాటక క్లబ్ లో వైసిపి కన్వీనర్ ఓర్సు నాగరాజు ఆధ్వర్యంలో కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిధులుగా గల్ఫ్ కన్వీనర్ ఇలియాస్ బి.హెచ్, గల్ఫ్ కో కన్వీనర్ గోవిందు నాగరాజు, ఈస్టర్న్ ప్రావిన్స్ సౌదీ అరేబియా కన్వీనర్ మహబూబ్ ఇలాహిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇలియాస్ మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందాలన్న రాష్ట్రం అభివృద్ధి పదంలో నడవాలన్న జగనన్న 2029 లో ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. బహరైన్ కన్వీనర్ ఓర్సు నాగరాజు మాట్లాడుతూ నాపై నమ్మకంతో బహరైన్ కన్వీనర్ గా నియమించినందుకు పార్టీ అధ్యక్షులు జగనన్నకు, ఆలూరు సాంబశివారెడ్డి, ఇలియాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది పాల్గొన్నారు.

చిన్నచిన్న ఆవిష్కరణలే శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు దోహదం

రాజంపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

చిన్నతనం నుంచి విద్యార్థుల్లో సైన్స్ పట్ల కొత్త ఆవిష్కరణల పట్ల ఉన్న జిజ్ఞాసను ఉపాధ్యాయులు ప్రోత్సహించినట్లయితే భావిశాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందని రాజు హైస్కూల్ సీఈఓ జి.రఘురామరాజు, ఫ్యూచర్ మైండ్స్ స్కూల్ కరస్పాండెంట్ నంద కిషోర్ లు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్స వం సందర్భంగా రాజు హై స్కూల్, ఫ్యూచర్ మైండ్స్ హై స్కూల్ లో విజ్ఞాన ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థులు చిన్నతనం నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశానికి సేవలందించాలని అన్నమాచార్య విశ్వవిద్యాలయ ఆచార్యులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు కాశీ గారి ప్రసాద్, ఆచార్యులు గోపాల్ లు విద్యార్థులకు సూచించారు. 28 వ జాతీయ సైన్స్ దినోత్స వాన్ని పురస్కరించుకుని స్థానిక శివాజీ నగర్ లో గల ఫ్యూచర్ మైండ్స్ పాఠశాలలో కరస్పాండెంట్ నందకిషోర్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు రామాంజులు, సైన్స్ ఉపాధ్యాయినీఉపాధ్యాయులు ఈ.సుజిత, ఎస్.శివశంకర్, ఎస్.సోనీ, గంగాధర్, పావని, కాలేషా పర్యవేక్షణ లో వందలాదిమంది విద్యార్థులు 50కి పైగా అత్యద్భుతమైన సైన్స్ ప్రాజెక్ట్ నమూనాలు ప్రదర్శించారు. ఎంపికైన నమూనాలకు నాలుగవ తేదీన న్యాయనిర్ణేతలచే బహుమతి ప్రధానం ఉంటుందని కరస్పాండెంట్ నందకిషోర్ తెలియజేశారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన స్పెస్ సిటీ చూసిన తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు శాస్త్రవేత్తలు అయ్యేందుకు ప్రోత్సహిస్తే దేశానికి సేవ చేసే శాస్త్రవేత్తలు కాగలరని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. నేటి పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి కూడా శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు.

పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న డీసీసీ బ్యాంక్ చైర్మన్

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 28 , ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధి లోని 19, 33వ వార్డుల విద్యానగర్, గుంత పల్లె ప్రాంతాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ప్రభుత్వ పథకంలో భాగంగా పేదల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందించడం విశేషంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు డాక్టర్ ఓబుళాపురం రాజశేఖర్, పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు నగిరి భైరవ ప్రసాద్, మాజీ కౌన్సిలర్ శంకర్ రెడ్డి, జయరామిరెడ్డి, అరవ శ్రీనివాసులరెడ్డి, కొంకుల రాంబాబు, చెరుకూరి రవికుమార్, కలసపాడు బాలిరెడ్డి, ప్రహ్లాదరెడ్డి, సుబ్బారాయుడు, సాంబశివరెడ్డి, గురుప్రసాద్ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, సుబ్బారెడ్డి, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేనేతల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

మదనపల్లె, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

మగ్గం నేస్తున్న ఎమ్మెల్యే

చేనేతల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శనివారం రాష్ట్ర రాజధాని అమరావతి నందు చేనేత కార్మికుల ఫోటో గ్యాలరీని ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చేనేత మగ్గం నేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చేనేత సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఏప్రిల్ నుంచి నేతన్నలకు ఉచిత విద్యుత్ పథకం అమలు చేయనున్నారన్నారు. ఈ పథకం కింద చేనేత మగ్గాలకు 200 యూనిట్లుకు, పవర్‌లూమ్స్‌కు 500యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ అందించనున్నారన్నారు. ఈ పథకం కింద రాష్ట్రంలో లక్ష కుటుంబాల వరకు లబ్ది చేకూరుతుందన్నారు. నీరుగట్టువారిపల్లెలో చేనేతలు వేసే పట్టుచీరలకు ప్రత్యేక బ్రాండ్ తీసుకువచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెలుతానన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం శాయశక్తులా కృషి చేస్తుందన్నారు.

గర్భాశయ క్యాన్సర్ను నిర్మూలించే వ్యాక్సిన్

యర్రగుంట్ల ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:

గర్భాశయ క్యాన్సర్ పూర్తిగా నిర్మూలించే దిశగా ప్రయాణించడానికి హెచ్పీవీ వ్యాక్సిన్ ఎంతో ఉపయోగపడుతుందని చిలంకూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గణేష్ కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం చిలంకూరు లోని వివేకానంద పాఠశాల నందు విద్యార్థినిలకు హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (హెచ్పీవీ) వ్యాక్సిన్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు హెచ్పీవీ గార్డాసిల్4 (16, 18, 6, 11 టైపుల పై పనిచేసే క్వాడ్రివేలెంట్ వ్యాక్సిన్ ను 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సులో తీసుకోవడం వల్ల క్యాన్సర్కు ముందస్తు రక్షణ లభిస్తుందని, రోగ నిరోధక శక్తి కూడా బలపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ నాగముని రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పార్వతమ్మ, హెల్త్ ప్రొవిడర్ గంగాభవాని ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం

ముద్దనూరు,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:

స్థానిక పట్టణంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచడమే లక్ష్యంగా, నియోజక వర్గ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మరియు జిల్లా టీడీపీ అధ్యక్షులు భూపేష్ సుబ్బిరామిరెడ్డి శనివారం స్థానిక పట్టణంలోని రిక్రియేషన్ క్లబ్బు ఆవరణములో ఏర్పాటుచేసిన సభ ప్రాంగణంలో పాల్గొని స్వచ్ఛరథం వాహనాన్ని ప్రారంభించారు. పారిశుద్ధంపై అవగాహన కల్పించడంతో పాటు, వ్యర్థాల నిర్వహణలో ప్రజలను భాగస్వామ్యం చేయడం దీని ప్రధాన ఉద్దేశ్యం అని వారు తెలిపారు . పాత వస్తువులను వదిలించుకుంటూనే నిత్యవసరాలను పొందే ఈ వినూత్న విధానం వల్ల పట్టణాలు గ్రామలు పరిశుభ్రంగా ఉండటమే కాకుండా, పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎండిఓ రాధాకృష్ణ వేణి పంచాయతీ ఈవో నరసింహులు , కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రత్నం పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ డే

బద్వేలు అర్బన్,ఫిబ్రవరి 28 ,ప్రభాతవార్త

పట్టణంలోని రత్నం ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమలోని ప్రతిభను ప్రదర్శిస్తూ వినూత్న ప్రయోగాలు, శాస్త్రీయ నమూనాలను తయారు చేసి ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోపవరం మండల విద్యాశాఖాధికారి ఎన్. చెన్నయ్య హాజరై విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను పరిశీలించారు. పాఠశాల కరస్పాండెంట్ రత్నం మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందించి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో రాణించేందుకు దోహదపడతాయని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు జి. సుబ్బయ్య, పాఠశాల డైరెక్టర్ శ్రీనాథ్, ఉపాధ్యాయులు సరోజమ్మ, బ్యూలా, అనూష, హరిత, కల్పన, రజియా, రాజకుమారి, ప్రణతి, నాగలక్ష్మి, జిలాని, అంజలి, పార్వతి, లాల్బీ, నాగసుబ్బమ్మ, హరికృష్ణ, మల్లికార్జున, నాగరాజు కార్యక్రమాన్ని నిర్వహించినందుకు విద్యార్థులను అభినందించారు.

ఇంజనీరింగ్, సైన్స్ విద్యతో బంగారు భవిష్యత్తు

కళాశాల డైరెక్టర్ డాక్టర్ రామలింగారెడ్డి

మదనపల్లె, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

జ్యోతి ప్రజ్వలనలో పాల్గొన్న దృశ్యం

ఇంజనీరింగ్, సైన్స్ విద్యతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్. రామలింగారెడ్డి తెలిపారు. శనివారం కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్స వం ఘనంగా నిర్వహించారు. రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నందుకు సివి.రామన్‌కు నోబుల్ బహుమతి ప్రధానం చేసిన జ్ఞాపకార్థంగా ఈ వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు వినూత్నంగా ఆలోచించడానికి, పరిశోధనలో పాల్గొనడానికి, సాంకేతిక పత్రాలను పెటెంట్లుగా, ఆచరణాత్మక అనువర్తనాలుగా మార్చుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాముడు మాట్లాడుతూ పరిశోధనలపై విద్యార్థులు దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్.మునిరత్నం పలు విషయాలను విద్యార్థులకు వెల్లడించారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి : సిఐ

చౌడేపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

సైకిల్ ర్యాలీ చేయిస్తున్న సిఐ సాయిప్రసాద్

మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలని పుంగనూరు రూరల్(చౌడేపల్లి)సిఐ సాయి ప్రసాద్ అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఉన్నత పాఠశాలలో ముందస్తుగా సంబరాలు చేసారు. బాలికలచే పట్టణంలో సైకిల్‌ర్యాలీ నిర్వహించారు. సమాజంలో పురుషునితో ధీటుగా మహిళలు రాణిస్తున్నారన్నారు. ముఖ్యంగా కుటుంబాల్లో ఆర్థిక స్వేచ్ఛను కల్పించి అందరిలో హుందాగా జీవించేందుకు మహిళలు కృషి చేస్తున్నారన్నారు. విద్య, వైద్య రంగాల్లో అతివల నైపుణ్యత అమోఘంగా వుందన్నారు. చట్టాలను గురించి తెలుసుకొని సమాజంలో మరింతగా రాణించాలని పిలుపునిచ్చారు. ప్రధానోపాధ్యాయుడు నాగరాజరెడ్డి, ఎస్ఐ చిన్నరెడ్డెప్ప, మండలంలోని మహిళా పోలీసులు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

టైలర్స్ సమస్యల పరిష్కారానికి సహకారం అందిస్తాం

పులివెందుల , ఫిబ్రవరి 28 , ప్రభాతవార్త :

టైలర్స్ సమస్యల పరిష్కారానికి సహకారం అందిస్తామని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ అన్నారు. పట్టణంలోని ఉమంతి నాగిరెడ్డి టైలర్ షాపులో మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్ ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ టైలర్లు అందరూ ఐక్యంగా ఉండి అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. టైలర్స్‌కు ఎలాంటి సహాయం కావాలన్నా తాను ముందుండి చేయడానికి సిద్ధంగా ఉన్నా నని హామీ ఇచ్చారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం 100 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగంతో షాప్ నడుపుతున్న టైలర్లకు ఉచిత విద్యుత్ అందిస్తే ఆర్థికంగా కొంత ఉపశమనం కలుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పార్నపల్లి కిషోర్, సోపాల వీర రిషికేశవరెడ్డి , టైలర్లు తదిత రులు పాల్గొన్నారు.

నేటి విద్యార్థులు రేపటి శాస్త్రవేత్తలుగా ఎదగాలి

గాలివీడు, ఫిబ్రవరి 28(ప్రభాతవార్త):

నేటి విద్యార్థులు అందరూ రేపటి శాస్త్రవేత్తగా ఎదగాలని మండల కేంద్రంలోని రవిచంద్ర సీబీఎస్ఇ స్కూల్, గౌతమ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం షింటో ఇమ్మానెయుల్, సైజుథామస్‌లు పేర్కొన్నారు. శనివారం జాతీయ సైన్స్ దినోత్స వం సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తి అభివృద్ధితో పాటు రాష్ట్రం, దేశం, ప్రపంచ అభివృద్ధిలో సైన్సు ప్రముఖపాత్ర వహిస్తుందని కొనియాడారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల మోడల్స్‌ను పరిశీలించారు. ఈ మోడల్స్‌లో బాగా తయారు చేసిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లిజాజాయ్, అడ్మిన్ షీజా, వైస్ ప్రిన్సిపల్స్ గరుడప్ప, కోఆర్డినేటర్ భాస్కర్‌రెడ్డి, సైన్సు ఉపాధ్యాయులు, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రేపటి శాస్త్రవేత్తలకు సివి రామన్ స్ఫూర్తి

లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

రేపటి శాస్త్రవేత్తలకు గొప్ప పరిశోధకుడు సివి రామన్ స్ఫూర్తి అని ఏపీ మోడల్ స్కూల్. ప్రిన్సిపాల్ వారాల రమేష్ పేర్కొన్నారు జాతీయ సైన్స్ ఫెయిర్ దినోత్సవ సందర్భంగా శనివారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివి రామన్ 1928లో కాంతి పరిక్షేపణంలో పరిశోధన జరిపి నోబుల్ బహుమతి పొందాడన్నారు. ఈయన పరిశోధన ఫలితాన్ని ద్రోపరిచిన రోజు ఫిబ్రవరి 20వ తేదీన జాతీయ సైన్స్ దినోత్స వంగా ప్రభుత్వం ప్రకటించింది అన్నారు. సి.వి.రామన్ విద్యార్థులు ఉపాధ్యాయులు యువ ఆవిష్కర్తలకు తమ లక్ష్యాలను వైపు నిబద్ధతతో ధైర్యంగా ముందుకు సాగుతున్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ

బద్వేలు ,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

బద్వేల్ మండలం అనంతరాజువురం పంచాయతీ పరిధిలోని లక్ష్మీపాలెంలో 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, పింఛన్ల పెంపు ద్వారా వేలాది కుటుంబాలకు ఆర్థిక భరోసా కలిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి కొనసాగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బసిరెడ్డి రవికుమార్ రెడ్డి, కడప పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బైసాని ప్రతాపరెడ్డి, మండల క్లస్టర్ ఇన్‌చార్జ్ బిజి వేముల రామచంద్రారెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మన్యం రామిరెడ్డి, పిరయ్య, గానుగపెంట శ్రీనివాసులు, డీలర్ శ్రీను, సుబ్బరాయుడు, యామయ్య కుమార్, రమణ, రామరాజు, వెంకటసుబ్బయ్య, మాజీ ఎంపీటీసీ జయరాములు, లక్ష్మీపాలెం దేవస్థానం చైర్మన్ సంజీవ్ కుమార్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహణ

బద్వేలు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

పట్టణంలోని గాండ్ల వీధిలో ఉన్న శ్రీ చైతన్య స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. భారత ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త సి.వి. రామన్ కనుగొన్న "రామన్ ఎఫెక్ట్" జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న ఈ దినోత్స వాన్ని జరుపుకుంటారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, కుతూహలం పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకలకు బద్వేల్ అర్బన్ ఎస్ఐ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ, నిత్యజీవితంలో సైన్స్ ప్రాముఖ్యత ఎంతో ఉందని, విద్యార్థులు కొత్త ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని సూచించారు. తదుపరి పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ ఖదీరుల్లాతో కలిసి అతిథులు విద్యార్థులు రూపొందించిన వర్కింగ్ మోడల్స్, ప్రాజెక్టులను పరిశీలించారు. ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థుల సృజనాత్మకతను అభినందించారు. పోటీల్లో విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేసి కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో డీన్ నాగసుబ్బరాయుడు, సిఇన్‌చార్జ్ మణికంత, ప్రైమరీ ఇన్‌చార్జ్ షబీనా మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు మరో అడుగు

పులివెందుల, ఫిబ్రవరి 28 , ప్రభాత వార్త :

పులివెందుల ఏపీఎన్జీవోస్ అసోసియేషన్ మహిళా సాధికారతకు మరో అడుగు వేయడం జరిగింది అని యూనియన్‌కు చెందిన మహిళా విభాగం (ఉమెన్స్ వింగ్) నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఏపీ ఏపీఎన్జీ వోస్ అధ్యక్షులు గజ్జల జగన్నాథం రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక ఏపీఎన్జీవోస్ కార్యాలయం నందు అధ్యక్షులు గజ్జల జగన్నాథం రెడ్డి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎన్జీవోస్ అధ్యక్షులు గజ్జల జగన్నాథం రెడ్డి మాట్లాడుతూ సంఘంలో మహిళా ఉద్యోగుల పాత్రను మరింత బలోపేతం చేయడం, వారి సమస్యలను సమగ్రంగా పరిష్కరించడం, సేవా కార్యక్రమాలలో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడం లక్ష్యంగా ఉమెన్స్ వింగ్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఎన్నికైన కార్యవర్గ సభ్యులు సంఘాన్ని మరింత బలంగా ముందుకు తీసుకెళ్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. నూతన కార్యవర్గంలో చైర్మన్‌గా ఆర్. అనసూయ దేవి (మెడికల్ డిపార్ట్మెంట్), కోచైర్మన్‌లుగా కె. రేష్మాంజి (ఇరిగేషన్ డిపార్ట్మెంట్), ఏ. అరుణ కుమారి (వెటర్నరీ డిపార్ట్మెంట్), లక్ష్మీ తాయారమ్మ (జి.ఎస్.డబ్ల్యూ.ఎస్ డిపార్ట్మెంట్) నియమితులయ్యారు. కన్వీనర్‌గా విజయ జ్యోతి (పంచాయతీ రాజ్), ఆర్గనైజింగ్ సెక్రటరీగా కె. సుభాషిణి (మెడికల్‌డిపార్ట్మెంట్) బాధ్యతలు స్వీకరించారు. కోకన్వీనర్‌లుగా పి.లక్ష్మి (జి.ఎస్.డబ్ల్యూ.ఎస్), శిరీష (మెడికల్), పి. దీప (జి.ఎస్.డబ్ల్యూ.ఎస్)లను ఎంపిక చేశారు. ట్రెజరర్‌గా టి. మోనిక కుమారి (వెటర్నరీ డిపార్ట్మెంట్), పబ్లిసిటీ సెక్రటరీగా చిలుకూరమ్మ (ఇరిగేషన్ డిపార్ట్మెంట్) బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పులివెందుల ఏపీఎన్జీవోస్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. మహిళా విభాగం ద్వారా ఉద్యోగుల సంక్షేమం, శిక్షణా కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు నాయకులు వెల్లడించారు. ఈ నూతన కార్యవర్గం ఏర్పాటుతో మహిళా ఉద్యోగుల సమస్యలకు ప్రత్యేక వేదిక లభించిందని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

సూర్య వాహనంపై ఆదిదేవుడు శ్రీనివాసుడు

రామసముద్రం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

రామసముద్రం మండలం, చంబకూరు గ్రామంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్న శ్రీ గట్టు వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్స వాలలో భాగంగా శనివారం స్వామివారు సూర్య వాహనంపై భక్తులకు దర్శనమిచ్చాడు. మేళ తాళాలతో, కోలాటలు, డప్పు వాయిద్యాలు, బాణసంచాల మధ్య స్వామివారిని వైభవంగా పురవీధులలో ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమాన్ని బలిజ కులస్తులచే నిర్వహించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు అయ్యారు.

శ్రీ చైతన్య విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

వైవీయూ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:

కడప చిన్నచౌక పరిధిలోని శ్రీ చైతన్య వాణకాలలో విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను సైన్సే సందర్భంగా ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనను చైతన్య విద్యా సంస్థల ఎ.జి.యం. డి. రమణియ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైన్సు పట్ల అవశాహస పెంచుకొని శాబ్దోయే, అవసరమయ్యే వివిధ శాస్త్రీని సూత్రన పరికరాలను ప్రపంచాన్నిముందు చూపుతో నడిపించే శక్తి కేవలం విద్యార్థులకు మాత్రమే ఉన్నదని తెలిపారు. కడప టౌన్‌లో ఉండే అన్ని శ్రీ చైతన్య విద్యా సంస్థలో సైన్సే సందర్భంగా సైన్సు ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగభూషణం, ఉపాధ్యాయులు, విద్యార్థుల వారి తల్లిదండ్రులు వాల్గొన్నారు.

మహిళా దినోత్సవం నేపథ్యంలో సైకిల్ ర్యాలీ

కె.వి.పల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కె.వి.పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో సబ్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో అవగాహన సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మోడల్‌స్కూల్ విద్యార్థినులు పాల్గొని మహిళల గౌరవం, సమానత్వం, భద్రతపై నినాదాలు చేశారు. మండల కేంద్రంలో ప్రారంభమైన ర్యాలీ ప్రధాన వీధుల మీదుగా సాగి ప్రజల్లో చైతన్యం కల్పించింది. అనంతరం విద్యార్థులకు గుడ్ టచ్ – బ్యాడ్ టచ్ గురించి, పోక్సో చట్టం (శివీదిలీవీ త్మి), బాల్య వివాహాల నిషేధం, మహిళలపై జరిగే నేరాలు, సైబర్ భద్రత అంశాలపై పోలీసులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.